# పెన్ పవర్

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి 11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

CELEBRATING 11TH YEAR ANNIVERSARY

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 84 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | ఆదివారం 30 నవంబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :84 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | SUN 30 NOVEMBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# అమరావతి అంతులేని కథ..

## చంద్రబాబుపై అంబటి రాంబాబు ఫైర్



- అమరావతి భూసేకరణపై మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శలు
- చంద్రబాబు అధికారంలోకి రాగానే భూముల ధరలు తగ్గాయన్న అంబటి
- రాజధాని పేరుతో చంద్రబాబు దోచుకుంటున్నారని ఆరోపణ

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విస్తరణ కోసం ప్రభుత్వం మరోసారి భూసేకరణకు సిద్ధమవుతున్న నేపథ్యంలో వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు చేశారు. అమరావతి కథ ఒక అంతులేని కథలా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతిలో భూముల ధరలు పడిపోయాయని వ్యాఖ్యానించారు. రాజధాని పేరుతో చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతూ దోచుకుంటున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు. ఇప్పటికే రాజధాని కోసం రైతులు 35 వేల ఎకరాల భూములు త్యాగం చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వ భూములతో కలిపి మొత్తం 50 వేల ఎకరాలతో ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధాని నిర్మిస్తానని గతంలో చంద్రబాబు ప్రగల్భాలు పలికారని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ భూసేకరణకు ఎందుకు సిద్ధమవుతున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల అమరావతి రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని అంబటి ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణంపై స్పష్టత ఇవ్వకుండా, పదేపదే భూసేకరణ అనడం రైతులను ఇబ్బందులకు గురి చేయడమేనని ఆయన అన్నారు. ప్రభుత్వ తీరుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.

# ఏపీకి కొత్త సీఎస్..

## 2026 మార్చి నుంచి బాధ్యతలు

- ఏపీ తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్
- 2026 మార్చి 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరణ
- ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్‌కు మూడు నెలల పదవీకాలం పొడిగింపు
- పది మంది డిప్యూటీ కలెక్టర్లకు పోస్టింగ్‌లు ఇస్తూ మరో ఉత్తర్వు




**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయిప్రసాద్ నియమితులయ్యారు. ఆయన 2026 మార్చి 1వ తేదీ నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పదవీకాలాన్ని ప్రభుత్వం మరో మూడు నెలల పాటు పొడిగించింది. దీనితో ఆయన 2026 మార్చి 28 వరకు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ పొడిగింపునకు సంబంధించి జీవో నంబర్ 2230ను ప్రభుత్వం విడుదల చేసింది. మరోవైపు రాష్ట్రంలో పది మంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ కూడా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్టీ నెంబర్ 2228ను ప్రస్తుత సీఎస్ విజయానంద్ విడుదల చేశారు. పరిపాలనాపరమైన ఈ మార్పులపై ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను జారీ చేయడంతో స్పష్టత వచ్చింది.




## ఐ-బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ

- ఐ-బొమ్మ, బప్పం పేర్లు ఎందుకు పెట్టాడో చెప్పిన ఐబొమ్మ రవి!
- ముగిసిన ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ
- సాంకేతిక సమస్య కారణంగా బలపం పేరునే బప్పంగా పెట్టినట్లు వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**పైరసీ వెబ్‌సైట్లు 'ఐబొమ్మ', 'బప్పం'ల పేర్లు ఎందుకు పెట్టారనే విషయాన్ని ఐ-బొమ్మ రవి విచారణలో వెల్లడించాడు. ఐ-బొమ్మ రవిని అరెస్టు చేసిన పోలీసులు మొదట ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. ఈ కేసులో మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి అతడిని మరోసారి కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరగా, నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం

వివరాలు 2లో..

### తొలివిడత భూముల్లో అభివృద్ధి చేయకుండా

# రెండో విడత సేకరణ ఎందుకు

## రెండో విడత అమరావతి భూసేకరణ: చంద్రబాబుకు షర్మిల సూటి ప్రశ్నలు

- ఇది రియల్ ఎస్టేట్ మాఫియా కాదా అని తీవ్ర స్థాయిలో ఆరోపణలు
- రాజధాని భూములపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్




**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యంగా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పిం చారు. అమరావతి రాజధాని కోసం రెండో విడత భూసేకరణ చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతూ, ఇది రియల్ ఎస్టేట్ మాఫియాను తలపిస్తోందని ఆరోపించారు. "మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపెంగ నూనె కావాలా?" అన్నట్లుగా చంద్రబాబు తీరు ఉందని ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు. తొలి విడతలో ప్రభుత్వ భూములతో కలిపి 54 వేల ఎకరాల్లో అభివృద్ధి జరిగిపోయిందని చంద్రబాబు భ్రమల్లో ఉన్నారు. రైతుల నుంచి తీసుకున్న 34 వేల ఎకరాల్లో ఒక్క కిలోమీటర్ నిర్మాణం కూడా జరగలేదని, ఐకానిక్ భవనాల ఊసే లేదని విమర్శించారు. అలాంటిది ఇప్పుడు కొత్తగా మరో 16 వేల ఎకరాలు ఎందుకని నిలదీశారు. అదానీ, అంబానీలకు బాకీ పడ్డారని భూములు సేకరిస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు. దేశంలోని అతిపెద్ద విమానాశ్రయాలు, అంతర్జాతీయ క్రీడా నగరాలతో పోలుస్తూ అమరావతికి వేల ఎకరాలు ఎందుకని షర్మిల అనుమానం వ్యక్తం చేశారు. ముంబై విమానాశ్రయానికి 1850 ఎకరాలు, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 2200 ఎకరాలు సరిపోయినప్పుడు, అమరావతికి 5 వేల ఎకరాలు అవసరమా అని అడిగారు. బీజింగ్, లండన్ ఒలింపిక్స్ స్పోర్ట్స్ సిటీలు 150 ఎకరాల్లోనే ఉండగా,

వివరాలు 2లో..



## హిందూపురంలో బ్రాహ్మణి పర్యటన..

### పాఠశాలలకు హెరిటేజ్ విరాళాలు

- హిందూపురంకు వస్తే పుట్టింటికి వచ్చినట్టే ఉంటుందన్న బ్రాహ్మణి
- హిందూపురం అంటే నందమూరిపురం అని వ్యాఖ్య
- హెరిటేజ్ ఫుడ్స్ ఆధ్వర్యంలో పాఠశాలలకు కంప్యూటర్ల వితరణ

**పెన్ పవర్ డెస్క్:**హిందూపురం నియోజకవర్గానికి రావడం తన పుట్టింటికి వచ్చినంత ఆనందంగా ఉందని ఐటీ, విద్యాశాఖ

వివరాలు 2లో..

## 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రివి కాలేవు



- పవన్ కల్యాణ్ 'తెలంగాణ' వ్యాఖ్యలు.. ప్యాకేజీ స్టార్ అంటూ తెలంగాణ ఎమ్మెల్యే తీవ్రవ్యాఖ్యలు
- తెలంగాణ నాయకుల దిష్టి వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతున్నాయన్న పవన్ కల్యాణ్
- దమ్ముంటే టీడీపీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్
- పవన్ కల్యాణ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్

వివరాలు 2లో..

# విశాఖ కేజీహెచ్‌లో అగ్ని ప్రమాదం



- కేజీహెచ్ గుండె జబ్బుల విభాగంలో అగ్ని ప్రమాదం
- ఏసీలో షార్ట్ సర్క్యూట్‌తో దట్టంగా అలుముకున్న పొగలు
- వార్డులోని 45 మంది రోగులను సురక్షితంగా తరలించిన సిబ్బంది

**పెన్ పవర్ డెస్క్:**విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)లో పెను ప్రమాదం తృటిలో తప్పింది. గుండె జబ్బుల చికిత్సా విభాగంలో శనివారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సిబ్బంది వెంటనే అప్రమత్తం కావడంతో రోగులంతా సురక్షితంగా బయటపడ్డారు. వివరాల్లోకి వెళితే, గుండె జబ్బుల విభాగానికి చెందిన ఆఫీస్ రూమ్‌లోని ఏసీ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వార్డు మొత్తం దట్టమైన

వివరాలు 2లో..

### బ్రేక్ ఫాస్ట్ భేటీలో ఏం చర్చించలేదు: సిద్ధరామయ్య,

## ఇంకొంతకాలం వేచి చూస్తా: డీకే శివకుమార్

- బ్రేక్ ఫాస్ట్ భేటీలో పాల్గొన్న సిద్ధరామయ్య, డీ.కే. శివకుమార్
- తమ మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవన్న సిద్ధరామయ్య
- అధిష్ఠానం వేచి చూడమన్నది.. ఇంకొంతకాలం వేచి చూస్తానన్న డీకే శివకుమార్



**పెన్ పవర్ డెస్క్:**అధిష్ఠానం సూచనల మేరకు డీకే శివకుమార్, తాను బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని, కానీ ఏ విషయంపై చర్చించలేదని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. ఇరువురు నేతలు కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని, ఇకముందు కూడా ఉండబోవని స్పష్టం చేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని అన్నారు.

వివరాలు 2లో..

# పిన్నెల్లి సోదరుల పాపం పండింది

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

- పిన్నెల్లి సోదరులు ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసిన నరహంతకులని ఆరోపణ
- అధికారాన్ని అడ్డు పెట్టుకుని కన్నూమిన్నూ కానకుండా పెట్రేగిపోయిన అరాచక శక్తి అని ఆగ్రహం
- మాచర్లను రావణకాష్టంలా మార్చేసి, ప్రజలపై దమనకాండకు తెగబడ్డ దౌర్జన్యకారులని విమర్శ

వివరాలు 2లో..



## వీధిపోటు, వాస్తు సమస్యలకు చెక్..

### అమరావతి రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇస్తామన్న పెమ్మసాని

- అమరావతి రైతుల సమస్యల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ భేటీ
- వాస్తు సమస్యలున్న రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయింపు
- నెల రోజుల్లో హెల్త్ కార్డులు, పెన్షన్ల సమస్యల పరిష్కారానికి హామీ

**పెన్ పవర్ డెస్క్:**రాజధాని అమరావతి రైతుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి సారించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ తొలిసారి సమావేశమై కీలక అంశాలపై చర్చించింది. ఈ భేటీలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# అమరావతికి రెండో దశ భూసేకరణ అభివృద్ధి వేగం కోసం కీలక అడుగు

ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతి నిర్మాణం పట్ల మరలా చైతన్యం కనిపిస్తోంది. రాజధానిని ప్రపంచస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రెండో దశ భారీ భూసేకరణకు సిద్ధమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇటీవల స్పష్టంచేసినట్లుగా, భవిష్యత్తు పెట్టుబడులు, అంతర్జాతీయ విమానాశ్రయం, స్పోర్ట్స్‌సిటీ, రైల్వేస్టేషన్ వంటి మౌలిక సదుపాయాల నిర్మాణానికి విస్తృత భూములు తప్పనిసరి అవుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కీలకంగా నిలిచింది. రాజధాని ప్రాంతం పరిధిలోని ఏడు గ్రామాల్లో 16,666 ఎకరాల భూసేకరణకు సీఆర్డీఏకి అనుమతి ఇస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ భూములతో కలిపి రెండో దశలో మొత్తం 20 వేల ఎకరాల భూమిని సమీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా అమరావతి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సమగ్రంగా సిద్ధం చేసేందుకు ప్రభుత్వం ముందడుగు వేసినట్లు స్పష్టమవుతోంది. ఏ ఏ ప్రాంతాల్లో భూసేకరణ కేబినెట్ సమావేశంలో భూసేకరణ చేపట్టే గ్రామాలను సవివరంగా పరిశీలించినట్లు సమాచారం. వైకుంఠపురం, పెదమద్దూరు, కర్లపూడి, హరిశ్చంద్రపురం, వడ్డమాను, పెదపరిమి, ఎంద్రాయి గ్రామాల్లో భూ లభ్యత, యాజమాన్య రికార్డులు, అభ్యంతరాల స్థితి వంటి అంశాలపై అధికారులు సమర్పించిన నివేదికలను సమగ్రంగా పరిశీలించినట్లు తెలుస్తోంది. గ్రామాల వారీగా ప్రభుత్వం సేకరించాలనుకుంటున్న భూములు ఇలా ఉన్నాయి:

**వైకుంఠపురం - 3,361 ఎకరాలు**
**పేదమద్దూరు - 1,145 ఎకరాలు**
**కర్లపూడి - 2,944 ఎకరాలు**
**హరిశ్చంద్రపురం -2,418 ఎకరాలు**
**వడ్డమాను -1,913 ఎకరాలు**
**పెదపరిమి - 6,513 ఎకరాలు**
**ఎంద్రాయి - 2,166 ఎకరాలు**

రైతుల వద్ద ఉన్న భూములు, ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూముల కలయికతో మొత్తం 20,494 ఎకరాలు రెండో విడతలో సేకరించే అవకాశం ఉందని తెలుస్తోంది. త్వరలోనే రెండో విడత ల్యాండ్‌పూలింగ్ నోటిఫికేషన్ వెలువడనుంది. 70,000 ఎకరాల రాజధానిభవిష్యత్తు రూపురేఖలు గతంలో మొదటి విడతలో ల్యాండ్‌పూలింగ్ ద్వారా రైతుల నుంచి ఇప్పటికే 34,000 ఎకరాలు సమీకరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రెండో దశ సేకరణతో పాటు, అదనంగా 16,000 ఎకరాల ప్రభుత్వ భూమిని సీఆర్డీఏకి అప్పగించే అవకాశం ఉంది. ఈ విధంగా, అమరావతి ప్రాజెక్టుకు మొత్తం 70,000 ఎకరాల విస్తీర్ణం సిద్ధమయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రణాళికాబద్ధ రాజధాని నిర్మాణ ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది. రైతుల పాత్రప్రగతి దిశలో కీలకం అమరావతి రైతులతో జరిగిన తాజా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన సందేశం ఇచ్చారు. రాజధాని నిర్మాణానికి రైతుల సహకారం మూల స్తంభమని, ఐక్యతతో ముందుకు రాకపోతే అమరావతి కేవలం మున్సిపాలిటీ స్థాయిలోనే మిగిలిపోతుందని హెచ్చరించారు. చిన్న విషయాలకైనా సోషల్ మీడియాలో వివాదాలు సృష్టించడం అభివృద్ధి సాధనను అడ్డుకుంటుందని అభిప్రాయపడ్డారు. జేఏసీల మధ్య ఐకమత్యం లోపిస్తే, అభివృద్ధి లక్ష్యాలు దెబ్బతింటాయని గుర్తు చేశారు. అందువల్ల అన్ని రైతులు ఒకే వేదికపై నిలబడి అమరావతి అభివృద్ధి కమిటీగా పనిచేయాలని సూచించారు.

**అభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభమా?**

రెండో దశ భూసేకరణ నిర్ణయం అమరావతి నిర్మాణానికి వేగం అందించే అవకాశం ఉంది. దీని ద్వారా అంతర్జాతీయ ప్రమాణాల మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన విస్తృత స్థలం ప్రభుత్వం చేతుల్లోకి రావచ్చు. ఒకవైపు పెట్టుబడిదారులను ఆకర్షించే మార్గం సుగమమవుతుండగా, మరోవైపు రాజధాని రూపకల్పన స్పష్టతతో ముందుకు సాగే అవకాశం ఏర్పడింది. అమరావతి అభివృద్ధి సంవత్సరాలుగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, తాజా చర్యలు పునరుత్తేజం నింపుతున్నాయి. ప్రభుత్వ సంకల్పం, రైతుల సహకారం, ప్రజల మద్దతు ఈ మూడు సమన్వయమైతే, అమరావతి నిజంగా అంతర్జాతీయ నగరంగా రూపుదిద్దుకోవడం దూరంలో లేని లక్ష్యంగా మారవచ్చు.

# పిన్నెల్లి సోదరుల పాపం పండింది

పిన్నెల్లి సోదరులపై మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. బడుగు, బలహీన వర్గాలను హింసించి, హతమార్చి ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసిన నరహంతకులు పిన్నెల్లి సోదరులని ఆరోపించారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని కళ్లు నెత్తికెక్కేలా పేట్రేగిపోయిన అరాచక శక్తి పిన్నెల్లి కుటుంబమని విమర్శించారు. మాచర్ల నియోజకవర్గాన్ని రావణకాష్టంలా మార్చి, తాలిబన్ల వలె ప్రతిపక్షాలు, ప్రజలపై దారుణ దమనకాండకు తెగబడ్డ దౌర్జన్యకారులని తీవ్రంగా విమర్శించారు. మాచర్ల నియోజకవర్గాన్ని ఆటవిక రాజ్యంగా, అరాచకాలకు అడ్డాగా మార్చుకున్నారని వ్యాఖ్యానించారు. సహజ వనరులన్నింటినీ దోచుకున్నారని, మాఫియాను నడిపించారని ఆరోపించారు. నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం లేకుండా నిర్మూలించాలన్నట్టుగా బరితెగించారని మండిపడ్డారు. ఎందరో తెదేపా కార్యకర్తలు దారుణ హత్యకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి అండతో వ్యవస్థలన్నింటినీ గుప్పిట్లో పెట్టుకుని పేట్రేగిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచర్లలో గత ఐదేళ్లలో పిన్నెల్లి రాజ్యాంగం, చట్టమే అమలైందని, అక్రమ వ్యాపారాలు, భూదందాలు, గనుల అక్రమ తవ్వకాలతో పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడ్డారని అన్నారు. పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఈవీఎంను ధ్వంసం చేశారని, సీఐపైనే హత్యాయత్నం చేసి బరితెగించారని అన్నారు. ఐదేళ్ల పాటు మాచర్ల, గురజాల, నరసరావుపేట ప్రాంతాలను తమ వ్యక్తిగత జాగీరుగా మార్చుకుని, బడుగు బలహీన వర్గాల ప్రజల గొంతు నొక్కి, రక్తం తాగిన ఈ ఇద్దరు నరరూపరాక్షసులు ఈ రోజు చట్టం ముందు అడ్డంగా దొరికిపోయారని అన్నారు. వంద గొడ్లు తిన్న రాబందు ఒక్క గాలివానకు నేలకూలిందన్న సామెత పిన్నెల్లికి అతికినట్లుగా సరిపోతుందని ఆయన అన్నారు. "చేసిన పాపాలు ఊరికే పోతాయా. సుప్రీంకోర్టు నిన్న పిన్నెల్లి సోదరులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది. ఇక వీళ్లకు జైలు శిక్ష తప్పదు. మాచర్ల ప్రజలు ఐదేళ్లుగా ఎదురుచూస్తున్న న్యాయం దగ్గరలోనే ఉంది" అని బ్రహ్మానందరెడ్డి అన్నారు.

# 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రివి కాలేవు

తెలంగాణ నాయకుల దిష్టి తగలడం వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతున్నాయన్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ నేత, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పవన్ కల్యాణ్‌కు 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రి కాలేరని, ఆయన ఒక ప్యాకేజీ స్టార్ అని విమర్శించారు. తమ దిష్టి తగిలితే పవన్ కల్యాణ్ గెలిచేవారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే తెలుగుదేశం పార్టీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్ విసిరారు. తెలంగాణ నాయకుల నరదిష్టి తగిలినందుకే కోనసీమ జిల్లాలో కొబ్బరి చెట్లు మొండెం లేకుండా అయ్యాయని పవన్ కల్యాణ్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. అదే నిజమైతే, ఇతరులు బాగుపడవద్దనే ఉద్దేశం తెలంగాణ వారికి ఉంటే ఆంధ్ర వాళ్లు హైదరాబాద్, తెలంగాణలో వ్యాపారాలు చేసుకునేవారా అని ప్రశ్నించారు. నీటిపారుదల, నిర్మాణం సహా వివిధ రంగాల్లో ఆంధ్ర వాళ్లు ఉన్నారని, తాము ఒక్క మాట కూడా అనడం లేదని అన్నారు. పవన్ కల్యాణ్ ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్?కు ఉప ముఖ్యమంత్రి అయ్యేవారా అన్నారు. ఆయన ఉండేది, వ్యాపారం

చేసుకునేది మాత్రం తెలంగాణలోనే అని గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ నాయకులది నరదిష్టి అయితే ఆయన హైదరాబాద్‌లో ఆస్తులు ఎందుకు కొనుగోలు చేశారని ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ తెలంగాణలో ఉన్న ఆస్తులను అమ్ముకుని విజయవాడలో ఉండాలని సవాల్ చేశారు. తాను కూడా పవన్ కల్యాణ్ అభిమానినేనని, అందుకే ఆయన ఓజీ సినిమా ఫ్లాప్ అయినా నిర్మాత నష్టపోకూడదనే ఉద్దేశంతో రూ.800 పెట్టి టిక్కెట్ కొనుగోలు చేశానని అన్నారు. కానీ ఇప్పుడు ఆయన తప్పుగా మాట్లాడారు కాబట్టి అది తప్పని చెబుతున్నానని వ్యాఖ్యానించారు.

## తొలివిడత భూముల్లో అభివృద్ధి చేయకుండా

# రెండో విడత సేకరణ ఎందుకు

- మొదటి పేజీ తరువాయి

ఇక్కడ 2500 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు.
రాజధాని భూములపై ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అనుమానాలను నివృత్తి చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. రెండో విడత భూసేకరణను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణం విభజన హామీలో భాగమని, అది కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి రాష్ట్రానికి వచ్చినప్పుడు నిధులు అడగకుండా శాలువాలు కప్పి సన్మానాలు చేయడం ఏంటని ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు.

# ఐ-బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ

- మొదటి పేజీ తరువాయి

అంగీకరించింది. అతడి రెండో విడత కస్టడీ నేటితో ముగిసింది. పోలీసుల విచారణలో అతడు పలు ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. ఐ-బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ అని తెలిపాడు. విశాఖలో సినిమాను బొమ్మ అని పిలిచేవారని అందుకే ఆ పేరు పెట్టినట్లు చెప్పాడు. మరో పైరసీ వెబ్‌సైట్‌కు బలపం అని పేరు పెట్టాలనుకున్నప్పటికీ, డొమైన్‌లో సాంకేతిక సమస్య కారణంగా 'ఎల్' అక్షరాన్ని తొలగించి 'బప్పం'గా మార్చినట్లు వెల్లడించాడు. ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ ఈరోజుతో ముగిసింది.
ఇందులో భాగంగా పోలీసులు అతడిని మూడు రోజుల పాటు ప్రశ్నించి, కీలక విషయాలను రాబట్టారు. పైరసీకి సంబంధించిన అడ్వాన్స్‌డ్ సాంకేతికత గురించి పోలీసులకు రవి వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాలు టెలిగ్రామ్ నుండి తీసుకున్నవేనని చెప్పాడు. కస్టడీ ముగియడంతో పోలీసులు అతడిని కోర్టులో హాజరుపరిచారు.

# విశాఖ కేజీహెచ్‌లో అగ్ని ప్రమాదం

- మొదటి పేజీ తరువాయి

పొగలు అలుముకోవడంతో రోగులు, వారి సహాయకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పొగ కారణంగా కొందరు ఊపిరాడక ఇబ్బంది పడ్డారు. ప్రమాదాన్ని గమనించిన ఆసుపత్రి సిబ్బంది వెంటనే స్పందించి అగ్నిమాపక విభాగానికి సమాచారం అందించారు. అదే సమయంలో వార్డులో చికిత్స పొందుతున్న 45 మంది రోగులను హుటాహుటిన వేరొక బ్లాక్‌కు సురక్షితంగా తరలించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ ఈ విషయాన్ని ధృవీకరించారు.
ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఏసీలో షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా భావిస్తున్నారు. సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెను ముప్పు తప్పిందని రోగులు, వైద్యులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే, కేజీహెచ్‌లో తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతుండటంపై రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# వీధిపోటు, వాస్తు సమస్యలకు చెక్..

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, ప్లాట్ల కేటాయింపులో సమస్యలు, ఆరోగ్య పథకాలు, పెన్షన్ల పునరుద్ధరణ వంటి అంశాలపై కూలంకషంగా చర్చించారు. సమావేశం అనంతరం పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాజధాని పరిధిలో 1286 ప్లాట్లకు వీధిపోటు సమస్యలు ఉన్నాయని, మరో 156 మంది రైతులు వాస్తుపరమైన కారణాలతో అసంతృప్తిగా ఉన్నారని గుర్తించినట్లు తెలిపారు. వాస్తు సమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించేందుకు అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. నిలిచిపోయిన హెల్త్ కార్డులు, పెన్షన్ల వంటి సమస్యలను నెల రోజుల్లోగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసైన్డ్, లంక భూముల సమస్యలను మిగతా భూముల నుంచి వేరు చేసి, కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని వివరించారు.
మంత్రి నారాయణ మాట్లాడుతూ.. జరీబు-నాన్ జరీబు, గ్రామకంఠం
భూముల సమస్యలపై కూడా సమగ్రంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. వచ్చే కేబినెట్‌లోనే అసైన్డ్, లంక భూముల సమస్యలపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. రాజధాని గ్రామాల్లో హెచ్‌డీ లైన్లు, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ప్రతి రెండు వారాలకు ఒకసారి వారితో సమావేశమవుతామని త్రిసభ్య కమిటీ ప్రకటించింది.

## బ్రేక్ ఫాస్ట్ భేటీలో ఏం చర్చించలేదు: సిద్ధరామయ్య,

# ఇంకొంతకాలం వేచి చూస్తా: డీకే శివకుమార్

- మొదటి పేజీ తరువాయి

కానీ ఏ విషయంపై చర్చించలేదని ఆయన వ్యాఖ్యానించారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకు ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందని ఆయన వెల్లడించారు. బీజేపీ, జేడీఎస్ పార్టీలు తమపై అసత్య ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే శివకుమార్ ఉమ్మడిగా ఎదుర్కొంటున్నామని అన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైన ప్రధానంగా దృష్టి సారించిందని అన్నారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. అనంతరం డీకే శివకుమార్ మాట్లాడుతూ కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో
కలిసి పని చేస్తానని స్పష్టం చేశారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని అన్నారు. అధిష్ఠానం ఏం చెప్పినా మేమంతా అనుసరిస్తామని పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. నాయకత్వం విషయంలోనూ అధిష్ఠానానిదే తుది నిర్ణయం అన్నారు. పార్టీ పెద్దలు తనను ఇంతకాలం వేచి ఉండమని చెప్పారని, అందుకే వేచి చూశానని, ఇంకొంతకాలం కూడా వేచి ఉండటానికి సిద్ధమేనని స్పష్టం చేశారు.

# హిందూపురంలో బ్రాహ్మణి పర్యటన..

- మొదటి పేజీ తరువాయి

మంత్రి నారా లోకేశ్ సతీమణి, హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి అన్నారు. ఆమె హిందూపురం నియోజకవర్గంలోని చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లు, ప్రింటర్లు వంటి ఉపకరణాలను అందజేశారు.
ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ, "హిందూపురం అంటే నందమూరిపురం. మా తాత నందమూరి తారకరామారావు, పెదనాన్న హరికృష్ణ, తండ్రి బాలకృష్ణ ఇక్కడి నుంచే ప్రాతినిధ్యం వహించారు. దీన్ని బట్టి నందమూరి కుటుంబానికి ఈ నియోజకవర్గంతో ఎంత బలమైన బంధం ఉందో అర్థం చేసుకోవచ్చు" అని గుర్తుచేశారు. భవిష్యత్తులో కూడా విద్యారంగ అభివృద్ధికి హెరిటేజ్ సంస్థ తన సహాయసహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను నేర్చుకుని, ఉన్నత స్థానాలకు ఎదిగి సమాజానికి ఉపయోగపడాలని ఆమె ఆకాంక్షించారు. పర్యటనలో భాగంగా చిలమత్తూరు జూనియర్ కళాశాల, లేపాక్షి మండలం కుర్లపల్లి, హిందూపురం మండలం పూలకుంటలోని ప్రభుత్వ పాఠశాలలను ఆమె సందర్శించారు. లేపాక్షి నవోదయ పాఠశాలలో హెరిటేజ్ సంస్థ ఏర్పాటు చేసిన సోలార్ గీజర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆమెకు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## కస్టమర్‌లా జ్యువెలర్స్ దుకాణంలోకి వచ్చి.. మూడు గోల్డ్ చైన్‌లు దొంగిలించాడు!




ఉత్తర ప్రదేశ్‌లోని బదౌన్ జిల్లాలో ఒక వ్యక్తి సూటు, బూటు వేసుకుని వచ్చి బంగారం దుకాణంలో కొనుగోలు పేరుతో బంగారు గొలుసులు దొంగతనం చేశాడు. ఈ ఘటన బదౌన్‌లోని ఒక బంగారం దుకాణంలో చోటుచేసుకుంది. ఖరీదైన దుస్తులతో బంగారం దుకాణంలోకి వచ్చి చోరీ చేసిన ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. నిన్న ఉదయం 11.30 గంటల సమయంలో సదర్ కొత్వాలి ప్రాంతంలోని హల్వాయి చౌక్‌లో ఉన్న జుగల్ కిషోర్ ప్రహ్లాది లాల్ జ్యువెలర్స్ దుకాణంలోకి ఒక వ్యక్తి ప్రవేశించాడు. నలుపురంగు జీన్స్, నలుపు రంగు కోటు, బూట్లు వేసుకున్న అతడు బంగారు గొలుసులు చూపించమని దుకాణంలోని యజమానిని అడిగాడు. యజమాని, సిబ్బంది పలు రకాల డిజైన్ బంగారు గొలుసులను అతడికి చూపించారు. అతను బంగారు గొలుసుల గురించి సిబ్బందిని అడుగుతున్న సమయంలోనే మరికొంతమంది ఆ దుకాణంలోకి వచ్చారు. దుకాణ యజమాని, సిబ్బంది దృష్టి ఇతరుల వైపు ఉండటాన్ని గమనించిన సదరు వ్యక్తి బాక్సులోని మూడు బంగారు గొలుసులను తీసుకుని, పక్కనే కూర్చున్న మహిళను తోసుకుని వేగంగా బయటకు పరుగు పెట్టాడు. అవాక్కైన యజమాని, సిబ్బంది అతనిని పట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ దొరకలేదు. యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. జ్యువెలరీ దుకాణంలోని సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించారు. బంగారు గొలుసులను దొంగిలించి పారిపోయిన నిందితుడిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడం కోసం ఎస్సై ఉద్యోగానికి రాజీనామా

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ సూర్యాపేట జిల్లాలో ఒక ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఒక ఎస్సై స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ఆయన పదవీ కాలం మరో ఐదు నెలలు ఉండగానే ఎన్నికలు రావడంతో, స్వగ్రామంలో పోటీ చేయాలనే ఆకాంక్షతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.
కోదాడలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న పులి వెంకటేశ్వర్లు తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. కోదాడ మండలం పరిధిలోని ఆయన స్వగ్రామం గుడిబండలో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆయన నామినేషన్ దాఖలు చేయనున్నారు. రాజకీయ పదవుల కోసం ప్రభుత్వ ఉద్యోగులు తమ అవకాశాలను బట్టి రాజీనామాలు చేయడం సాధారణంగా చూస్తుంటాం. ఎంతోమంది ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు సైతం తమ పదవులకు రాజీనామా చేసి, తమకు నచ్చిన రాజకీయ పార్టీలలో చేరి ప్రజా ప్రతినిధులుగా ఎన్నికవుతున్నారు లేదా నామినేటెడ్ పదవులు పొందుతున్నారు. మరికొందరు ఉద్యోగ విరమణ అనంతరం రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# గిరిజన ప్రాంతాల పురోగతి వెనుక
## కేంద్రం పాత్రనే ప్రజలు గుర్తించాలి!



- ఉచిత బియ్యం నుంచి ఇళ్ళ దాకా కేంద్రమే ఇచ్చింది!
- ఎక్కడ చూసినా పీఎం పథకాలే..!
- మోడీకి కృతజ్ఞతలు చూపాలన్న బిజెపి నాయకులు బోండ్ల చిరంజీవి

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 29:**అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో కనిపిస్తున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సాధ్యమైందని బీజేపీ సీనియర్ నాయకులు బోండ్ల చిరంజీవి వెల్లడించారు. గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం నుండి రహదారులు, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా నుండి ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు, అలాగే ఉచిత బియ్యం పంపిణీ వరకుఅన్నింటికీ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వమే నిధులు సమకూర్చుతోందని వారు చెప్పారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు ఎవరిచ్చారు? రోడ్డు ఎవరుచేశారు? నీటి కనెక్షన్ ఎక్కడి పథకం? అని ప్రశ్నిస్తే ప్రజలే స్పష్టంగా "పీఎం ఆవాస్ యోజన", "పీఎం గ్రామ సడక్ యోజన", "పీఎం జల్ జీవన్ మిషన్" పేర్లను చెబుతున్నారని, అందుకు నేమ్‌బోర్డులు కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయని నాయకులు వివరించారు.ఉచిత బియ్యం అంశాన్ని ప్రస్తావిస్తూ..గత ముఖ్యమంత్రులు ఎన్.టి.రామారావు రెండు రూపాయల బియ్యం ఇచ్చినా, వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఐదు రూపాయల బియ్యం అందించినా వారిని ప్రజలు దేవుళ్లలా కొనియాడారని గుర్తుచేశారు. "అయితే గత ఐదేళ్ల నుంచి పూర్తిగా ఉచితంగా బియ్యం ఇస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి కూడా అదే సమదృష్టి, అదే కృతజ్ఞత చూపాలి కదా?" అని బీజేపీ నాయకులు ప్రశ్నించారు. అత్యధిక ఆర్థిక వనరులు ఉన్న రాష్ట్రమే అయినప్పటికీ గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కేంద్ర సహకారం తప్పనిసరిగా అవసరమని వారు పేర్కొన్నారు. "బీజేపీ గ్రామస్థాయిలో బలంగా లేదంటూ ఎవరు ఏమనుకున్నానరేంద్ర మోదీ, భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్లు ప్రపంచవ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ప్రజలు సాక్షిగా కేంద్ర పథకాల ప్రయోజనం గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తోంది" అని నేతలు అన్నారు.

**పంచాయతీ ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు:**

రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కూటమి పొత్తులో బీజేపీ అభ్యర్థులు పోటీ చేసే స్థానాల్లో ప్రజలు ఆశీర్వదిస్తే పంచాయతీల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. ప్రక్క రాష్ట్రంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించినట్లుగాఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులతో పాటు అదనంగా రూ: 10 లక్షలు వచ్చే అవకాశముందని, దీనిపై పార్టీ తదుపరి హామీ ఇస్తుందని బీజేపీ సీనియర్ నాయకుడు బొండ్ల చిరంజీవి స్పష్టం చేశారు. "2021%-%22లో పోటీ చేసిన ప్రాంతాల్లో మా కార్యకర్తలు నిలబడ్డారు. బెదిరింపులు, దాడులు ఎదురైనా వెనక్కి తగ్గలేదు. మేము గెలుపుతో ఉప్పొంగే వాళ్లం కాదు, ఓటమితో దిగజారే వాళ్లం కాదు. కర్తవ్యం, పొత్తు విలువలను కాపాడే నాయకత్వం మాలో ఉంది" అని బీజేపీ నాయకులు బోండ్ల చిరంజీవి పేర్కొన్నారు.

# తూర్పులో మొదలైన మాదిగ ఆత్మీయ సమ్మేళనం






- రానున్న రోజుల్లో అన్ని జిల్లాల్లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు చేపట్టాలి.
- రాష్ట్ర ఎస్సీ కమిషన్ కే.ఎస్.జోహార్

**పాయకరావుపేట, పెన్ పవర్, నవంబర్30:** రానున్న రోజుల్లో రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో మాదిగ ఆత్మీయ సమ్మేళనాలు కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్ జోహార్ పేర్కొన్నారు. ఈ మేరకు తూర్పు భాగంగా చెప్పుకుంటున్న తుని నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా తుని నియోజకవర్గంలో మాదిగ నాయకుల ఆధ్వర్యంలో మాదిగ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఎంతో సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు. ఈ మేరకు తుని నియోజకవర్గం ఎర్ర కోనేరు వద్ద గల పద్మనాభం భవన్లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్ జోహార్ పాల్గొని రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న అరెస్ట్ ఎందుకు ముందుంటామని అలాగే రెండు గ్లాసుల పద్దతి రెండు బలలు పద్ధతులు ఎక్కడున్నా వారు దాన్ని తొలగించాలని లేనట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగాతెలియజేశారు. అనంతరం ఆయన తుని నియోజకవర్గ మాదిగ నాయకులు ఘనంగా సన్మానించి పుష్ప గుచ్ఛంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగన్న, పలివెల సతీష్,హరి, దూలపల్లిచిన్న, జ్యోతి కుమార్, నాగేశ్వరరావు ఆరుగుల మోషే, తుమ్మలపల్లి నాని, మోర్త అబ్బులు, డొక్కా అజయ్ బాబు, తుమ్మలపల్లి కుమార్, గంపలు చినరాజు, తాతపూడి రాజు, ముప్పిడి శ్యామ్ కుమార్, ఆరుగోల్లు రాజబాబు మాదిగ కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి నగర్ రోడ్డు పనులు చేపట్టిన యుజిడి సిబ్బంది







- నిర్లక్ష్యానికి కేరాఫ్ యూజీడి
- క్రొత్త పనులకు తప్పా ..యు జి డి గోతులు మీకు కనబడవా,,,!
- యుజిడిలో ఒకే ఒక్కడు వర్క్ ఇన్స్పెక్టర్ నరేష్,,ఆయన రూటే సప"రేటు"

**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు29:** పెన్ పవర్ దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన యు సి డి జీవీఎంసీ వి భాగం 12వ వార్డు క్రాంతి నగర్ లో రోడ్డు పనులు పూర్తి ఆరు నెలలుగా రోడ్డు నిర్మాణం జరగక పలు ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఎన్ పవర్ దినపత్రిక వచ్చిన వార్తకు స్పందించిన అధికారులు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం దినపత్రికకు జీవీఎంసీ యుజిడి అధికారులకు క్రాంతి నగర్ ప్రజల తరఫున అధ్యక్షుడు ఎన్ సత్యనారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాన రోడ్డుపై ఉన్న యుసిడి మరమత్ పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.


పెన్ పవర్ PEN POWER
నిర్లక్ష్యానికి కేరాఫ్ యు జి డి

# మర్దగుడ నుంచి పటక దవడ తారోడ్డు పనులు వేగవంతం చెయ్యకపోతే డిప్యూటీ సీఎం కి
## పిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నామంట్టున్న అటుగా రాకపోకలు సాగించే గిరిజనులు







అనంతగిరి నవంబర్28. పెన్ పవర్ ఆనంత గిరి మండలం మర్ధ గుడ గ్రామం నుంచి రాజుపాక, పటక దవడ గ్రామం వరకు రహదారి సౌకర్యం లేక అటుగా నాలుగైదు గ్రామాల గిరిజనులు అనేక ఇబ్బందులకు గురౌవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కొన్ని కోట్ల నిధులు మంజూరు చేసిందని, రోడ్డు పనులు మాత్రం నల్లేరు మీద నడకలా జరుగుతున్నాయని, అటుగా రాక పోకలు సాగించే గిరిజనులు ప్రభుత్వ పై మండి పడుతున్నారు. మర్ధ గుడ గ్రామం నుంచి పటక దవడ గ్రామం వరకు అనంతగిరి పరిధిలోకి చెందినదని, పటక దవడ నుంచి బూర్జ పంచాయతీ హుకుంపేట మండలానికి చెందినదని, హుకుంపేట మండలం చేరుకోవాలి అంటే సుమారు 16 కిలోమీటర్ల దూరం వుంటాదని, మొందా తుఫానికి మట్టి రోడ్డు పూర్తీగా శిదిలమై కోతలకుగురై పూర్తీగా పాడయ్యిందని, అనంతగిరి మండల కేంద్రం చేరుకోవాలన్న, హుకుంపేట మండలం వెళ్ళాలన్నా రోడ్డు శిదిల మవ్వడంతో ఎటు వెళ్లలేక గ్రామాల్లోనే ఉండే పరిస్థితని, అవసరమై కాలినడకే శరణ్యమని, ఆరోగ్యం పట్ల ఎటువంటి సమస్యలు వచ్చిన, అటు అనంతగిరి మండలం గాని, ఇటు హుకుంపేట మండల కేంద్రం గాని చేరుకోలేని పరిస్థితని, ఎటు వెళ్లాలి అన్న మార్గం లేకపోవడంతో రవాణా కష్టాలు అధికమయ్యాయని, అనంతగిరి మండలం దగ్గర కావడంతో నిత్యం వారు కావలసిన ముడి సరుకులు వారపు సంత రోజు కాలినడకని వెళ్లి కొనుగోలు చేసుకుంటున్నట్లు వారు తెలుపుతున్నారు. పటక దవడ గ్రామం నుంచి బూర్జ గ్రామం చేరుకొని అక్కడ నుంచి మండల కేంద్రం హుకుంపేట వెళ్లాలంటే చాలా దూరంగా ఉంటాదని, పటక దవడ పాఠశాలకు, అంగన్ వాడికి చిన్నారులకు అందించే మిడ్ డే మీల్స్ సరుకులకు నానా ఇబ్బదులు పడి తీసుకు వచ్చే పరిస్థితి ఎదురౌతుందని, పటక దవడ గ్రామంలో పాఠశాల భవనం లేకపోవడంతో చర్చిలో పాఠశాల నిర్వహించడం జరుగుతుందని, మధ్యాహ్న భోజన పథకం మిడ్డే మీల్స్ నిర్వహకులు ఇంటి ఆవరణలో జరుగుతుందని, ఉపాధ్యాయురాలు జ్యోతి తెలిపారు. హుకుంపేట మండల పరిధి బూర్జ పంచాయతీ పటక దవడ గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలు విధులు నిర్వహిస్తున్న రోడ్డు సౌకర్యం లేక అనంత గిరి మండలానికి పటక దవడ గ్రామం పాఠశాల దగ్గర కావడంతో రోజు పాఠశాలకు అనంతగిరి నుంచి రాకపోకలు సాగిస్తున్నామని, ఇంటుగా రహదారి కూడా పూర్తిగా శిథిలమయ్యిందని, రహదారి మార్గం పూర్తిగా శిథిలం కావడంతో రాకపోకలకు సమస్యగా మారిందని ఆమె అన్నారు. అటుగా రాకపోకలు సాగించే గ్రామస్తులు అప్పారావు, అర్జున్ తదితరులు తెలుపుతున్నారు. ఈ మధ్య కురిసిన వర్షాలకు బూర్జ నుంచి పటక దవడ, పటక దవడ నుంచి మర్దగుడ వరకు రోడ్డు పూర్తిగా శిథిలమైందని, ద్విచక్ర వాహన దారులు నిత్యం రాక పోకలు సాగించే గిరిజలు తెలుపుతున్నా రు. రహదారి మంజూరైన రోడ్డు పనులు కొనసాగటం లేదని అక్కడక్కడ మెట్టలు పరిచి విడిచి పెట్టారని, రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అటుగా గ్రామాల గిరిజనులు వాపో తున్నారు. రహదారి నిర్మాణ పనులు నాయకులు అధికారులు త్వరగా చేయించకపోతే డిప్యూటీ సీ.ఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కలవడానికి సిద్ధంగా ఉన్నామని, డిప్యూటీ సీఎం రహదారి పనులు వేగంగా చేయిస్తా రనే నమ్మకంతో తొందరలోనే డిప్యూటీ సీఎంను కలుస్తామని అటుగా రాక పోకలు సాగించే గ్రామ గిరిజనులు తెలుపుతున్నారు. వేణుగోపాలరావు అందించిన వివరాలు ట్రైబల్ వెల్ఫేర్ ఈ.ఈ వేణుగోపాల రావు అందించిన వివరాలు బూర్జ నుంచి పటక దవడ గ్రామం వరకు 6.8 కోట్ల నిధుల షేంక్షన్ అయ్యిందని, స్టేట్ వైడ్ బిల్స్ లేక రహదారి పనులు నెమ్మదించాయని, 2025 డిసెంబర్ 15 లోపు మొదటి విడత బిల్లులు చేయడానికి ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని, 15 తర్వాత పనుల్లో వేగవంతం పెరుగుతాదని ఆయన తెలిపారు. పంచాయతీ రాజ్ డి.ఈ.ఈ రామమ్ అందించినవి మరదలా నుంచి పటక దవడవరం 2.30 కోట్లు మంజూరు అయ్యాయని, తొందరలోనే మొదటి విడత బిల్లులు అవుతాయని పనులు వేగవంతం చేయిస్తామని ఆయన తెలిపారు.



# పాలకొండలో టీడీపీ బలోపేత వ్యూహాయ పరిశీలకులతో కీలక సమావేశం నిర్వహించిన కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు, పెన్ పవర్,నవంబర్ 29:**పార్వతీపురం మన్యం జిల్లా అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న పాలకొండ నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ ఆర్గనైజేషన్ బలోపేతంపై పార్టీ నాయకత్వం దృష్టి సారించింది. నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పడాల భూదేవి ఆధ్వర్యంలో పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ సాయి బాబా దర్శనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
తర్వాత పాలకొండ పరిశీలకులు, డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ గారితో సమావేశమై నియోజకవర్గ టీడీపీ కమిటీల పునర్వ్యవస్థీకరణ, గ్రామ%–%మండల స్థాయి నాయకత్వ బలోపేతం, బూత్ కమిటీల పటిష్టీకరణపై విస్తృత చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అప్పల నాయుడు, పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు సుమంత్ నాయుడు, సీనియర్ నాయకులు కొండబాబు తదితరులు ఉన్నారు.

# చిరుధాన్యాల ప్రాసెసింగ్ సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**పాడేరు , పెన్ పవర్,నవంబర్ 29:** డుంబ్రిగూడ మండలం కిలోగూడ గ్రామంలో ఎన్జీవో సంజీవని చే నిర్వహిస్తున్న చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ సెంటర్ ని శనివారం జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిరుధాన్యాలు ఆరోగ్యానికి మంచివని, చాలా ఉపయోగాలు ఉన్నాయని, చిరుధాన్యాలతో అనేక రకాల ఆహారాలు తయారుచేసి వాటిని ప్రజల్లోకి తీసుకురావాలని తెలియజేశారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు బీపీ షుగర్ లాంటి వ్యాధులతో బాధపడుతున్నారని, బయట లభ్యమయ్యే ఆహార అలవాట్లకు బానిసలు కాకుండా చిరుధాన్యాలచే తయారు చేస్తున్న వంటకాలు అలవాటు చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. పర్యాటకులకు సాధారణ ఆహారం కాకుండా ఏజెన్సీ వంటకాలు రుచి చూపించాలని పేర్కొన్నారు.
చిరుధాన్యాలచే తయారు చేస్తున్న పలహారశాలను కూడా ప్రారంభించారు.
అనంతరం కిలోగూడ గ్రామంలో మంజూరైన హోమ్ స్టేస్ నీ పరిశీలించారు. అక్కడ నుంచి అనంతరం బలే గూడ గ్రామంలో విడివికే సెంటర్ విస్తరాకుల తయారీ కేంద్రాన్ని పరిశీలించి లబ్ధిదారులకు, నిర్వకులకు అభివృద్ధి పరంగా తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ వి ఎస్ నంద్, సంజీవని ఎన్జీవో సీఈవో దేవుళ్ళు, వాసన్ ఎన్జీవో సన్యాసిరావు, డిపిఎం ఏపీ సిఎన్ఎఫ్ భాస్కర్ రావు, డుంబ్రిగూడ ఎంపీడీవో, డుంబ్రిగూడ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు .

# రహదారుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే.





**గుమ్మలక్ష్మీపురం, కొమరాడ నవంబర్ 29. పెన్ పవర్.**మండలంలో గల కుమ్మరిగుంట పంచాయతీ పరిధిలోగల గ్రామాలలో శనివారం నాడు కొమరాడ మండల పార్టీ అధ్యక్షులు సనాపతి శేఖర్ పాత్రుడు ఆధ్వర్యంలో రహదారులను ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపన చేశారు.కొమరాడ మండలం,కుమ్మరిగుంట గ్రామంలో 16 లక్షల తో నిర్మించిన రహదారిని ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. అలాగే.కుమ్మరిగుంట పంచాయతీ కందివలస గ్రామానికి మంజూరైన 30 లక్షలతో రహదారి నిర్మాణ పనులను ప్రారంభించడానిక శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గ్రామ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆమె తెలిపారు.రవాణా సౌకర్యాల మెరుగుదలకు గ్రామీణ ప్రాంతాల పురోగతికి పునాది అని గ్రామ ప్రజలు చాలా కాలంగా ఇబ్బందులు పడుతూ ఎదురుచూస్తున్న ఈ రహదారి పూర్తి కావడంతో విద్యార్థులు రైతులు సాధారణ ప్రయాణికులు ఎంతో ప్రయోజనం అని ఎమ్మెల్యే అన్నారు.ఆమెవెంట కుమ్మరిగుంట సర్పంచ్,గొర్ల లక్ష్మణరావు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నంగిరెడ్డి మధుసూదన్ రావు,దేవకోట వెంకట నాయుడు,పి వెంకట నాయుడు,ఏఎంసి వైస్ చైర్మన్.గౌరీ శంకర్రావు,కొమరాడ మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జీలు గొట్టాపు త్రినాధ్,బలరాం,బొంగు భానుజీ రావు,మండల ప్రధాన కార్యదర్శి.మరణాన్న కిషోర్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు.బురిడీ ఖాళీ, బురిడి వేణు,కంపవలస సర్పంచ్ వెంకటలక్ష్మి,అర్థం సర్పంచ్.అధికారి వేణు బిడ్డ,మరియు కోటమి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# డిసెంబర్ 5న పండగ వాతావరణం లో మెగా పేరెంట్ టీచర్ మీట్

- వచ్చే ఐదు సంవత్సరాలు గాను కాఫీ ఉత్పత్తులపై కార్యాచరణ ప్రణాళిక
- జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్



**పాడేరు, పెన్ పవర్,నవంబర్ 29:** 2025–2026 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వా ఆదేశాలు మేరకు డిసెంబర్ 5న మెగా పేరెంట్ టీచర్ మీట్ జిల్లాలో అన్ని ప్రభుత్వ సంబంధిత ప్రైమరీ పాఠశాలు, సెకండరీ పాఠశాలలు, జూనియర్ కళాశాల లో పండగ వాతావరణం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నందు పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరానికి గాను జరిగిన ఫార్మేటివ్ అసెస్మెంట్, సమ్మేటివ్ అసెస్మెంట్ లా పరీక్షల ఫలితాలు, పురోగతి పై తల్లిదండ్రులకు వివరించబడతాయని పేర్కొన్నారు. పాఠశాల, ఉపాధ్యాయులు పనితీరుపై విద్యార్థుల తల్లిదండ్రులకు తెలుపబడతాయని అన్నారు. జిల్లాలో 2945 ప్రభుత్వ పాఠశాలు, జూనియర్ కాలేజెస్ లో ఉన్న 1.8 లక్షల విద్యార్థులు, తల్లిదండ్రులు 1.2 లక్షల మంది పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాట్లపై ఎంఈఓస్, ఎ టి డబ్ల్యూ ఎస్, ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల 45 గంటలు వరకు, అనంతరం డొక్కా సీతమ్మ భోజన కార్యక్రమంతో ముగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచింగ్ మెటీరియల్, స్పోర్ట్స్ మెటీరియల్, లైబ్రరీ బుక్స్ ప్రదర్శన చేయబడతాయని అన్నారు. ఫౌండేషన్ లిట్రసి న్యూమరాసి (%ఖీూచీ%) బేస్ లైన్ పరీక్షలు జూలైలో పెట్టడం జరిగిందని, ఫలితాలు బట్టి ఏబిసిడి కేటగిరి కేటాయించి, సిడి కేటగిరీలో ఉన్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో 6300 ఉపాధ్యాయులకు దీనిపై ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. బేస్ లైన్ శిక్షణా కార్యక్రమం చాలా క్రమబద్ధంగా, పగడ్బందీగా జరుగుతుందని తెలిపారు. మెగా పేరెంట్ టీచర్ మీట్లో ప్రజాప్రతినిధులు, పూర్వపు విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులకు సన్మాన కార్యక్రమం జరుపబడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థుల ప్రతిభ, అనుమానాల నివృతి పై ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కలిసి క్లాస్ రూమ్ లో సమీక్షిస్తారని తెలిపారు. సెకండరీ విద్యార్థులకు తెలుపబడే కెరియర్ గైడెన్స్, నైపుణ్యాభివృద్ధి, మెంటల్ హెల్త్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, అంటూ అంశాలపై తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందని అన్నారు.
మన ప్రాంతాల్లో పండిన అరుకు కాఫీకి అంతర్జాతీయంగా గుర్తింపు ఉందని, దానికి తగినట్లుగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు.
రాబోయే సంవత్సరం నుండి 5 సంవత్సరాల వరకు కాఫీ ఉత్పత్తులపై కార్యాచరణ ప్రణాళిక ప్రభుత్వం జీవో రూపంగా విడుదల చేసిందని తెలిపారు. మన జిల్లా గాను కాఫీ ప్రాజెక్ట్ నిమిత్తం 202.19 కోట్ల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పాడేరు డివిజన్ 11 మండలాలో లక్ష ఎకరాలు అదనపు కాఫీ తోటలు, 75 వేల ఎకరాలలో 30 సంవత్సరాలు దాటిన మొక్కలను తొలగించి, గ్యాప్ ఫీలింగ్ చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.
విపత్తులు తట్టుకునే విధంగా తొమ్మిది రకాల నేటివ్ షేడ్ ప్లాంటేషన్ సిల్వర్ ఓక్ బదులుగా చేపట్టడం జరుగుతుందని అన్నారు.
మల్టీక్రాపింగ్ పద్ధతిలో ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరానికి గాను 1000 యూనిట్స్ మోటరైజ్డ్ బేబీ పల్పర్ యూనిట్స్ 85% సబ్సిడీతో రైతులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జీకే విధి, జీ మాడుగుల గ్రామాలలో ఎక్కువ పల్పర్ యూనిట్ మంజూరు అయ్యిందని, నిధులు మంజూరులో జాప్యం కారణంగా పనులు జాప్యం జరుగుతుందని అన్నారు.
వచ్చే సంవత్సరం కాఫీ ఉత్పత్తి సమయానికి ఎక్కువ పల్పర్ యూనిట్స్ వాడకంలోకి వస్తుందని తెలిపారు. కాఫీ పండ్ల రకాలు బట్టి గ్రేట్ నిర్ధారిస్తామని, గ్రేడ్స్ నిర్ధారణ బట్టి రైతులకి గిట్టుబాటు ధర తెలియజేశారు. అరబికా కాఫీకి పార్చ్మెంట్ 450 రూపాయలు, చెర్రీ కాఫీ 270 రూపాయలు నిర్ధారించడం జరిగిందని అన్నారు. ఏ గ్రేడ్ కాఫీ పళ్ళకు కేజీ 60 రూపాయలు చొప్పున, బి గ్రేడ్ కాఫీ పళ్ళకు కేజీ 55 రూపాయలు చొప్పున నిర్ధారించామని తెలియజేశారు.
కాఫీ బెర్రీ బోర్డర్ పాక్షికంగా ప్రభావిత ప్రాంతాలపై ఆంక్షలు విధించామని, ఆంక్షలు తప్పితే వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. దీనిపై అవగాహన సదస్సులు పెట్టడం జరిగిందని తెలియజేశారు. కాఫీ విక్రాలు చేసే వాళ్ళకి లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని తెలియజేశారు.
ఈ పత్రిక సమావేశంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమని శ్రీ పూజ, జిల్లా విద్యాశాఖ అధికారి పి బ్రహ్మాజీ, సమగ్ర శిక్షణ అధికారి స్వామి నాయుడు, జిల్లా హార్టికల్చర్ అధికారి కరెంట్ తదితరులు పాల్గొన్నారు.

# సంతల్లో కుళ్ళిన చేపలు మాంసం విక్రయాలు..



- ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం..
- మారుమూల అమాయక గిరిజనులే వీరు టార్గెట్.
- నిషేధింపబడ్డ క్యాట్ ఫిష్లు దర్జాగా అమ్మకాలు సాగిస్తున్న వ్యాపారులు.
- వాటిని తినకూడదని తెలియక
- తక్కువ ధరకు దొరకడంతో వాటినే కొన్ని ఆనారోగ్య పాలవుతున్న గిరిజనులు.

**హుకుంపేట పెన్ పవర్ నవంబర్ 29**
శనివారం సంతలో దర్జాగా కుళ్ళిన చేపలు విక్రయాలు జరుపుతున్నారు.
అంతే కాకుండా నిషేధం ఉన్నటువంటి క్యాట్ ఫిష్ లు కూడా అమ్ముతున్నారు. అవి తినకూడదు అని తెలియని అమాయక గిరిజన ప్రజలు వాటిని కొనుగోలు చేసి తినడం వల్ల అనారోగ్యం పాలైన సందర్భాలు అనేకమే ఉన్నాయి.
అంతేకాకుండా చేపల వ్యాపారులు వారి వ్యాపార సముదాయాలపై ఎర్రని తరపాలిన్ తో కప్పి ఉంచడంతో తార్పాలిని యొక్క ఎర్రని రంగు చేపల పై పడి చేపలు ఇంకా తాజా గానే ఉన్నాయని నమ్మపలికి మరి మోసం చేస్తున్నారు.
అనేక మార్లు అధికారులు మరియు కొనుగోలుదారులు వ్యాపారులను హెచ్చరించిన వారు తీరు మారలేదు. దింతో వారి వ్యాపారం ఆరు కుళ్ళు చేపలు మూడు క్యాట్ ఫిష్లల వాలా వ్యాపారం ఉందనే చెప్పుకోవాలి.
శనివారం సంతల్లో అధికారుల జాడ కనబడట్లేదని అనేకమంది వాపోతున్నారు. సంతల్లో తూనికల్లో భారీవ్యత్యాసాలు ఉన్నాయని. మరియు వస్తువుల్లో నాణ్యత పూర్తిగా లేదని అనే మాటలు వినిపించడం సర్వసాధారణం అయిపోయింది.
కాలం చెల్లిన వస్తువులను కూడా అమ్ముతున్నారనే గుసగుసలు వినిపించక మానలేదు. సంతల్లో కూరగాయలు అలాగే నిత్యవసర వస్తువులు పప్పులు. మంచి నూనె వంటివి చాలా మటుకు నకిలీ వస్తువులే దొరుకుతున్నాయని దీంతో కొనుగోలుదారులు తీవ్రంగా నష్టపోతున్నారని అంటున్నారు. అలాగే సంతల్లో పురుగుల మందులు వంటివి కూడా లభ్యం కావడంతో అనేకమంది. సరైన అవగాహన లేక పంట పొలాలను ఆరోగ్యాలను పాడు చేసుకున్న సందర్భాలు అనేకమనే చెప్పుకోవాలి. ఇలాంటివి పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కొనుగోలుదారులు అంటున్నారు ఈ ఒక్క హుకుంపేట సంతలోనే కాకుండా ప్రతి సంతలో ఇదే స్థితినిత్యం పునరావృతం అవుతున్న ఏ ఒక్క అధికారులు కూడా సంతలపై దృష్టి సారించడం లేదని రైతులు ప్రజలు వినియోగదారులు నష్టపోతున్నప్పటికీ ఏ ఒక్కరికి పట్టకపోవటం చాలా బాధాకరమని పలువురు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి నకిలీ వస్తువులను అరికట్టాలని మరియు కుళ్ళు మాసం చేపలు వంటివి అమ్మకాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజల అభిప్రాయపడ్డారు. సంతలో కుళ్ళిన చేపలను అమ్ముతున్నారనే సమాచారం. కొనుగోలు దారులు నేరుగా పంచాయతీ కార్యాలయంలో తెలపగా పంచాయతీ సెక్రెటరీ సత్యనారాయణ మరియు మహిళా పోలీస్ జ్యోతి మరియు సచివాలయ సిబ్బంది చేపల దుకాణాల వద్దకు వెళ్లి కుళ్ళిన చేపలను. గుర్తించి వాటిని తొలగిచారు. మరలా ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపై క్రిమినల్ కేసులు తప్పవని వారు హెచ్చరించారు



# ఆరోగ్య రంగంలో 'అపోలో ఫార్మసీ' సరికొత్త అధ్యాయం

- ఉత్తరప్రదేశ్ అయోధ్యలో 7,000వ దుకాణం
- భారతదేశంలో అతి పెద్ద ఫార్మసీ నెట్వర్క్: పి జయ కుమార్ సీఈవో అపోలో ఫార్మసీస్ లిమిటెడ్.



**విశాఖ తూర్పు,పెన్ పవర్,నవవంబరు29:** ఉత్తరప్రదేశ్ అయోధ్యలో 7 వేల వ అపోలో ఫార్మసీ షాపును ప్రారంభించిన పి జయ కుమార్ సీఈఓ అపోలో ఫార్మసీస్. వి సీ రమేష్ సీఈవో హెచ్ బి పి. నవీన్ సహాని. రీజనల్ హెడ్ నార్త్ అపోలో ఫార్మసీస్. శనివారం ప్రారంభించారు.నాణ్యమైన మందులకు నమ్మకమైన చిరునామా అది.. నాలుగు దశాబ్దాల ఆరోగ్య
సేవలో నిబద్ధతకు నిదర్శనం అపోలో ఫార్మసి' దేశ నలుమూలలా విస్తరిస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన అపోలో సరికొత్త మైలురాయికి చేరుకుందని అపోలో ఫార్మసీ నెట్వర్క్ ఇప్పుడు ఏడువేల ఉత్పత్తులతో కొత్త అధ్యాయాన్ని అందించిందని ఉత్తరప్రదేశ్లోని అయోధ్యలో 7,000 దుకాణాన్ని ప్రారంభించడంతో ఇది సాకారం అయిందని
అపోలో హెల్త్ కో ఎగ్జిక్యూటివ్ చైర్పర్సన్ శోభనా కామినేని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయులలో ఎనభై శాతం మంది అపోలో ఫార్మసీకి నలబై నిమిషాల దూరంలోనే ఉంటున్నారని చెప్పారని, రోజుకు పది లక్షలకు పైగా ఆర్డర్లు ఇస్తున్నామని,7,000వ దుకాణం మైలురాయితో ప్రజలు మా మీద ఉంచిన నమ్మకానికి ప్రతీక అన్నారు. ఫార్మసీ నెట్వర్కుని బలోపేతం చేయడంపై దృష్టి పెడతామన్నారు.అపోలోను మొదటి, అత్యంత నమ్మకమైన ఆరోగ్య భాగస్వామిగా నిలబెట్టడం మా లక్ష్యమన్నారు.అపోలో ఫార్మసీ పరిధి డిజిటల్ ప్లాట్ఫామ్ అపోలో 24ఎ7 ద్వారా మరింత బలపడి ఉంది.ఈ ప్లాట్ఫామ్ 19,000 పైగా పిన్కోడ్లకు డెలివరీ అవుతోంది.ప్రధాన మెట్రో నగరాలలో త్వరిత డెలివరీ సేవలు అందజేశాయి. ఇదే యాప్ ద్వారా అపోలో వైద్యులతో వర్చువల్ కన్సల్టేషన్లు,డయాగ్నస్టిక్ సేవలు, దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణ, కస్టమైజ్డ్ ఇన్సూరెన్స్ సొల్యూషన్లు వంటి అపోలో విస్తృత ఆరోగ్య సేవలు అందుబాటులో ఉన్నాయి.అపోలో ఫార్మసీ దేశమంతటా 7,000 ఫార్మసీలతో అతిపెద్ద నెట్వర్క్ గా ఉంది.రెండో అతిపెద్ద ఫార్మసీ చైన్ తో ప్రస్తుత రెండు రెట్లు పెద్దదన్నారు.1.25 లక్షల ఎస్కేయూలు డెలివరీ, 19,000 పైగా అపోలో మరో ప్రధానస్థాయి మైలరాయిని చేరుకుందని దేశంలో అతిపెద్ద చెల్లింపులు ఆరోగ్య రాయల్టీ ప్రోగ్రాములుగా ఉన్న అపోలో సర్కిల్ ఇప్పుడు పది మిలియన్ల సభ్యులు సంఖ్యను దాటిందని అపోలో ఎక్కువ సిస్టంలో అందించే ప్రత్యేక విలువ ఆధారిత సేవలు వల్ల ఈ ప్రోగ్రాం దేశవ్యాప్తంగా వేగంగా వృద్ధి చెందని అన్నారు.
ప్రధానంగా అపోలో హెల్త్ కొ దేశంలోని అతిపెద్ద ఫార్మసీ రిటైల్ నెట్వర్కు 7000 దుకాణాలు అపోలో ఫార్మసీ ని నిర్వహిస్తుందని ఇది 19 పైగా పిన్కోడ్ ద్వారా వినియోగదారులకు సేవలను అందిస్తుందని దేశంలో గ్రామ డిజిటల్ హెల్త్ కేర్ 24/7 గంటలు కూడా అపోలో హెల్త్ కు పరిధిలోనే పనిచేస్తుందని అన్నారు ఓమ్ని చానల్ ఎకో సిస్టం ద్వారా రోజుకు సుమారు లక్షల మంది మందులను హోమ్ డెలివరీ నెలకు 3 లక్షల వైద్యుల కన్సల్టెన్సీ బుకింగులు నెలకు 1.5 లక్షల డయాగ్నస్టిక్స్ బుకింగ్లు నిర్వహిస్తూ నాలుగు కోట్లపైగా వినియోగదారులకు సేవలను అందిస్తుందని వినియోగదారులకు నేరుగా అందించే సేవలతో పాటు అపోలో హెల్త్ కంపెనీ పంపిణీ విధానంలో కూడా కార్యకర్తలు నిర్వహిస్తుందన్నారు ఇందులో పెద్ద స్థాయిలో ఔషధాలు ఎఫ్ఎంసీజీ ఉత్పత్తులు వెల్నెస్ ఉత్పత్తులు కొనుగోలు పంపిణీ ఉన్నాయన్నారు అత్యధిక సాంకేతిక కృత్రిమ మేధా అదరిత సాధనాలు విశ్వనిహిత్యమైన క్లినికల్ నైపుణ్యంతో ముందుకు సాగుతుందని అపోలో హెల్త్ కో భారత దేశంలోని సమగ్ర వినియోగదాన్ని కేంద్రంగా ఓమ్ని ఛానల్ హెల్త్ కేర్ భవిష్యత్తు ను మలుస్తుందని అన్నారు.

## నరవ హై స్కూల్ జంక్షన్ వద్ద గంజాయి తరలింపు

- యువకుడును అరెస్ట్ చేసిన పెందుర్తి పోలీసులు
- పోలీసుల దాడిలో 1.5 కిలోల గంజాయి స్వాధీనం



**పెందుర్తి, పెన్ పవర్, నవంబరు 29 :** స్థానిక పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి రవాణా, విక్రయంపై ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీసులు మరో కేసును బయటపెట్టారు. నరవ గ్రామానికి చెందిన స్వర్ణపూడి సంపత్ సాయి శ్రీరామ్ మణికంఠ మారుతి (31) అనే వ్యక్తి ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి తెచ్చి పెందుర్తి పరిసరాల్లో విక్రయిస్తున్నాడన్న విశ్వసనీయ సమాచారం పోలీసులు స్వీకరించారు. ఈ సమాచారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.వి.సతీష్ కుమార్ దృష్టికి రావడంతో, ఆయన మార్గదర్శకత్వంలో ఎస్సై దేవుడి నాయుడు బృందంతో కలిసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. గురువారం నరవ హై స్కూల్ జంక్షన్ వద్ద మాటువేసిన పోలీసులు, నిందితుడు సుమారు కేజీన్నారా కిలోల గంజాయిను తరలిస్తున్న సమయంలో అతన్ని పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు.

అరెస్టు చేసిన అనంతరం నిందితుడిని కోర్టుకు హాజరుపరచగా, గౌరవ కోర్టు అతనిపై 15 రోజుల న్యాయ పరిరక్షణ రిమాండ్ విధించింది. అనంతరం అతన్ని విశాఖపట్నంలోని సెంట్రల్ జైలుకు తరలించి జైలు అధికారులకు అప్పగించారు. డ్రగ్స్ మరియు గంజాయి వంటి అక్రమ పదార్థాల రవాణా, వాణిజ్యాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలను కొనసాగిస్తున్నామని పెందుర్తి పోలీసులు తెలిపారు. ఇటువంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు స్పష్టం చేశారు.

## రాంబిల్లిలో విస్తృత రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు భారీగా పోలీసు శాఖ నిర్వహించిన కార్యక్రమం





**అనకాపల్లి, పెన్ పవర్, నవంబర్ 29 :** స్థానిక అనకాపల్లి జిల్లాలో ఇటీవల పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు రాంబిల్లి మండలంలో విస్తృత స్థాయిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని పోలీసు శాఖ నిర్వహించింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు రాంబిల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, అనకాపల్లి డీటీఓ జి.మనోహర్, ఎం.వి.ఐ కె. ప్రవీణ్ కుమార్, రాంబిల్లి సిఐ సిహెచ్. నరసింగరావు ప్రధాన అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్లు, స్కూల్ బస్సుల డ్రైవర్లు, స్కూల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి విభాగానికి అధికారులు ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి, నిబంధనలు, పాటించాల్సిన జాగ్రత్తలు, రోడ్డు భద్రతా చర్యలపై విశదీకరించారు.

**ట్రాఫిక్ నియమాల ప్రాధాన్యంపై అవగాహన..**

అధికారులు మాట్లాడుతూ హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరి. ఇవే అనేక కుటుంబాలను దుర్ఘటనల నుంచి రక్షిస్తాయి అని సూచించారు. అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా గత నెలలోనే రాంబిల్లి పరిధిలో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

**ఓవర్‌లోడింగ్‌పై కఠిన చర్యలు..**

ఇటీవలి కాలంలో అధిక లోడ్ కారణంగా జరిగిన ప్రమాదాలను ప్రస్తావించిన అధికారులు రాంబిల్లి పరిసర ప్రాంతాల్లో ఇకపై ఓవర్‌లోడింగ్‌ను అస్సలు సహించము. కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

**స్కూల్ బస్సుల కోసం తప్పనిసరి నిబంధనలు..**

స్కూల్ మేనేజ్‌మెంట్‌కు పోలీసులు పలు సూచనలు చేశారు. స్కూల్ బస్సుల్లో చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికేట్, స్పీడ్ గవర్నర్, ఫైర్ ఎక్స్టింగ్విషర్, అనుభవజ్ఞుడైన అటెండర్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. బాలల భద్రత విషయంలో నిర్లక్ష్యాన్ని అసలు సహించబోమని హెచ్చరిక జారీ చేశారు.

**లారీ, ఆటో డ్రైవర్లకు ముఖ్య సూచనలు..**

డ్రైవర్లు మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని స్పష్టం చేస్తూ, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ప్రతి పౌరుని బాధ్యతని అధికారులందరూ ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు.

**ప్రాణాన్ని కాపాడేది జాగ్రత్త” – అధికారు**

అధికారులు మాట్లాడుతూ ప్రతి కుటుంబం సురక్షితంగా ఉండాలంటే, రోడ్డు నియమాలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రాణాలను కాపాడేది జాగ్రత్త. నిబంధనల్ని పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చు.” అని సందేశం ఇచ్చారు.

**స్థానిక స్టేషన్ సిబ్బంది చురుకైన పాల్గొనడం..**

ఈ కార్యక్రమంలో రాంబిల్లి ఎస్సై నాగేంద్ర, పోలీస్ సిబ్బంది పాల్గొని ఇటీవల జరిగిన ప్రమాదాల వివరాలు, వాటి కారణాలను వివరిస్తూ డ్రైవర్లలో అవగాహన పెంచారు.

# గోపాలపట్నం బాలికల హైస్కూల్లో పిల్లల కోసం సేవా కార్యక్రమం





### సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో పిల్లలకు వైద్య తనిఖీలు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 29 :** స్థానిక గోపాలపట్నం బాలికల హైస్కూల్లో ఈరోజు సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వైద్య తనిఖీలు నిర్వహించి, అవసరమైన సహాయక ఉపకరణాలు అందించేందుకు ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ప్రాంతీయంగా ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు ప్రభుత్వం అందించే సేవలు ఏ విధంగా అమలవుతున్నాయో స్పష్టంగా చూపించింది.

**అధికారుల పాల్గొనడం – సేవా దృష్టిని ప్రతిబింబించింది..**

జిల్లా సహిత విద్య కోఆర్డినేటర్ నీరజ గారు కార్యక్రమానికి హాజరై పిల్లల పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా ప్రభుత్వ సహిత విద్య లక్ష్యాల పట్ల ఉన్న కట్టుబాటును వ్యక్తపరిచారు. అలాగే పెందుర్తి మండల విద్యాధికారులు సువర్ణ, మధుమూర్తి పాల్గొనడం స్థానిక స్థాయి పరిపాలన కూడా ఈ కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలియజేసింది.

**పాఠశాలల సహకారం – సమన్వయకర్తల పాత్ర స్పష్టంగా కనిపించింది..**

స్థానిక బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రావు కార్యక్రమం నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. వారి పర్యవేక్షణతో కార్యక్రమం సమర్థవంతంగా సాగింది.

**విస్తృత పాల్గొనడం – అవసరాల విభిన్నతకు దృష్టి..**

పెందుర్తి మరియు గోపాలపట్నం మండలాలకు చెందిన ప్రత్యేక అవసరాలు గల 150 మంది పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొనడం ద్వారా ఈ ప్రాంతంలో ఇలాంటి సేవల అవసరం ఎంత ఎక్కువగా ఉందో అర్థమవుతోంది. పలువురి అవసరాలు భిన్నంగా ఉండటంతో వైద్య మరియు పునరావాస సేవలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది.

**ఆర్టిఫిషియల్ లిమ్స్ కార్పొరేషన్ తనిఖీలు – ప్రయోజనకరమైన అడుగు..**

కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్, ప్రతినిధులు పిల్లలకు శారీరక మదింపు చేసి, అవసరమైన ప్రోస్థెటిక్ ఉపకరణాలు, ఆర్థోటిక్ సహాయ పరికరాల అవసరాలను గుర్తించారు. ఇది పిల్లల స్వయం సాధికారత కోసం చాలా కీలకమైన దశగా చెప్పవచ్చు.

**ఐఈఆర్టీ ఉపాధ్యాయుల సహకారం – శిక్షణ, విద్యా మార్గదర్శకతపై దృష్టి..**

లక్ష్మీ నగర్ ఉపాధ్యాయుడు ఎం. మోహనరావు, పెందుర్తి ఐఈఆర్టీ నాగేశ్వరరావు, గోపాలపట్నం, ఐఈఆర్టీ ఎం.మాధవి పాల్గొని, పిల్లల విద్యా అవసరాలు, ప్రత్యేక శిక్షణ, సపోర్ట్ సేవలు గురించి మార్గదర్శకతనిచ్చారు. ఇది ప్రత్యేక అవసరాల పిల్లల విద్యా పురోగతిపై ప్రత్యక్షంగా ప్రభావం చూపే అంశం. ఈ కార్యక్రమం పరిపాలన, విద్యా శాఖ, వైద్య విభాగం, తల్లిదండ్రులు, అన్నీ ఒకే వేదికపై కలిసి ప్రత్యేక అవసరాల పిల్లలకు సేవలు అందించడానికి ప్రయత్నిస్తున్న సానుకూల దృశ్యాన్ని చూపింది. ఇలాంటి కార్యక్రమాలు క్రమం తప్పకుండా జరిగితే, పిల్లల జీవన నాణ్యత, విద్యా అవకాశాలు మరింత మెరుగుపడతాయి.




# సింహాచలంలో భక్తిశ్రద్ధల నడుమ శ్రీ స్వామివారి సహస్రనామార్చన





**సింహాచలం, పెన్ పవర్, నవంబర్ 29 :** దేశంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన సింహాచలంలో, శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానంలో శనివారం ఉదయం సహస్రనామార్చన సేవ భక్తి పరవశాలతో నిండిన వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఆర్జిత సేవల కార్యక్రమంలో భాగంగా, స్వామివారి ఉత్సవమూర్తి శ్రీ గోవిందరాజస్వామిను ఉభయ దేవేరులతో కలిసి మండపంలో ప్రత్యేకంగా అధిష్టింపజేశారు. అనంతరం సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్ర ఆగమ శాస్త్ర విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలు నిర్వహించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాలు అనంతరం భక్తులకు వేదాశీర్వచనాలు అందజేయగా, దేవస్థానం తరపున శేషవస్త్రాలు మరియు స్వామివారి ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు కార్యక్రమం సమగ్రంగా నిర్వహించగా, అనంతరం భక్తులకు స్వామివారి అంతరాలయ దర్శనానికి అనుమతి ఇచ్చారు.

# కొడితే కొట్టాలిరా సిక్స్ కొట్టాలి..!

ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఉపాధ్యాయులకు క్రీడలు.



**హుకుంపేట పెన్ పవర్ నవంబర్ 29:** హుకుంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థలంలో శనివారం క్రికెట్ ఆడుతున్న ఉపాధ్యాయులు. ఉపాధ్యాయులు మానసిక ఆటవిడుపు కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబల్ వంటి గేమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని. ఎప్పుడు విద్యార్థులకు పాటలు నేర్పించేందుకు బిజీగా ఉండే ఉపాధ్యాయులను ఒక్కరోజు ఆటలు పోటీ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించింది. మండలంలోని ఉపాధ్యాయులు ఆసక్తి ఉన్న పురుషులు స్త్రీలు యొక్క ఆటలపోటీలకు మండలంలోని ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులు పురుషులు,స్త్రీలు ఆటలు పోటీల్లో పాల్గొనవచ్చని ప్రభుత్వం నిర్ణయించింది. ఉత్సాహంగా ఆహ్లాదకరంగా ఉపాధ్యాయులు క్రికెట్ ను ఆడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ చిన్నారావు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, చిన్నారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మావోయిస్టుల బంద్ నేపథ్యంలో వాహనాల తనిఖీలు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 29:** మావోయిస్టులు పిలుపునిచ్చిన ఆదివారం బంద్‌ను దృష్టిలో ఉంచుకుని జీకేవీధి పోలీసు అధికారులు అప్రమత్తం అయ్యారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల కోసం ముఖ్య రహదారులు, కీలక మార్గాల్లో వాహన తనిఖీలను కఠినతరం చేశారు. అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులు, వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సురేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు. బంద్ నేపథ్యంలో మారుమూల గ్రామాలకు ఆర్టీసీ బస్సులను తాత్కాలికంగా నిలిపివేసినట్టు అధికారులు వెల్లడించారు. ప్రయాణికులు సహకరించాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని పోలీసులు సూచిస్తున్నారు.

# వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ అన్న సమారాధన





**గాజువాక: పెన్ పవర్ ,నవంబర్ 29** గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంల ప్రాంగణం లో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ,ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు . ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి వాంబే కాలనీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఏడు వారాలు నిష్టతోతో పూజ చేసి ఏడు ప్రదర్శనలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి ప్రదర్శలు చేసి స్వామివారిని కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తులకు ప్రగాఢ నమ్మకం అని అన్నారు . ఆలయ ప్రధాను అర్చకులు రాకేష్ శర్మ ఆచార్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి అభిషేకములు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కొల్లు సూర్య ప్రకాష్ , పెంటకోట నాగేశ్వరరావు,పెంటకోట రాజు,ఉషారాణి, లక్ష్మ మ్మ,హిమాజా,పద్మ,కాంతమ్మ ,హిమాజా, చిట్టెమ్మ ,చిన్నమ్మ,ఉషారాణి ,సత్యవతి, రమణమ్మ, మంగమ్మా మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.

# వైభవంగా సింహాచలం దేవస్థానంలో నిత్యకల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, నవంబర్ 29 :**ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామివారి సింహాచలం పుణ్యక్షేత్రంలో శనివారం నాడు నిత్యకల్యాణం ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. దేవస్థానం ఆర్జిత సేవల్లో విశిష్ట స్థానాన్ని పొందిన ఈ నిత్యకల్యాణ మహోత్సవానికి తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి అయిన శ్రీ గోవిందరాజస్వామిని ఉభయ నాయికల సమేతంగా ప్రత్యేక మండపంలో అధిష్టింపజేశారు. అనంతరం కార్యక్రమానికి పాంచరాత్ర ఆగమోక్త విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం చేసి శాస్త్రోక్తంగా శ్రీకారం చుట్టారు.
భక్తుల గోత్రనామాలతో ప్రత్యేక సంకల్పాన్ని పేర్కొంటూ కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆపై జీలకర్ర–బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల వంటి సాంప్రదాయ రీతులని అర్చకులు అత్యంత శోభాయమానంగా, భక్తి భావంతో నిర్వహించారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా మంత్రపుష్పం, మంగళాశాసనాలు చేసిన అర్చకులు భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు స్వామివారి అంతరాలయ దర్శనం కల్పించబడింది. నిత్యకల్యాణ మహోత్సవంలో పాల్గొన్న వైకుంఠవాసులందరికీ ఆధ్యాత్మిక ఆనందం నిండిపోయింది. ఈ కార్యక్రమం మొత్తం దేవస్థానం అధికారులు సమర్థవంతంగా నిర్వహించారు.

# 45 జీవో క్రమబద్ధీకరణ పై నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న వీఆర్ఓల పై చర్యలు తీసుకోవాలి : టీడీపీ



**గాజువాక :పెన్ పవర్ ,నవంబర్ 29 :**కూటమి ప్రభుత్వము గాజువాక భూ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని దృఢ సంకల్పంతో ఆదేశాలు ఇచ్చి నెలలు గడుస్తున్నా క్షేత్రస్థాయిలో వీఆర్వోలు అనుసరిస్తున్న ద్వంద విధానాల వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని గాజువాక తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. దానిపై విచారించి గాజువాక మండల అధికారి తక్షణమే చర్యలు తీసుకోవాలని గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈరోజు పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి గాజువాక మండల అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో 301జీఓ పట్టాలపై అప్పటి యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన పనిచేసి ప్రజల మన్ననలు పొందుతే ,ఇప్పటి యంత్రాంగం తీవ్రంగా వైఫలించింది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఎన్నో ఆశలతో జీవోను తీసుకొని వస్తే దీనిని కార్యరూపం దాల్చడం లో మండలాధికారం తీవ్రంగా వైఫల్యం చెందారన్నారు. ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకోకపోతే తీవ్ర నిరసన చేపట్టవలసిన వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాజువాక బీసీ సెల్ అధ్యక్షుడు తమిరె శివ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి దొడ్డి సత్యరావు, జిల్లా టిడిపి కార్యదర్శి పెద్దాడ సోమనాయుడు 67 , 87 టిడిపి ప్రధాన కార్యదర్శి బట్టప్రకాష్, కొమ్మనాపల్లి సింహాచలం, పల్లా వేణు, మురళి, కన్నెపిల్ల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వచ్చిన ప్రతి ఒక్కరికీ వైద్యం అందాలి: జిల్లా ప్రోగ్రాం అధికారి హెచ్చరిక



**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**సీలేరు ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా అధికారి**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 29:**అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీలోని మారుమూల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చికిత్స కోసం వచ్చే ప్రతి రోగికి పూర్తిస్థాయిలో వైద్యం అందించాలి అని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ కిరణ్ ఆదేశించారు. శనివారం సీలేరు ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మారుమూల ఆసుపత్రుల్లో మందులు, ల్యాబ్ టెక్నీషియన్ పరీక్షలు, వైద్యులు, సిబ్బంది, అవసరమైన వ్యాక్సిన్లు సమృద్ధిగా ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులపైన ప్రజల్లో నమ్మకం పెరగేందుకు సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరింత చొరవ చూపాలని సూచించారు. గర్భిణీలు ప్రసవానికి కనీసం నాలుగు రోజులు ముందుగా ఆసుపత్రిలో చేరడం తప్పనిసరి అని గుర్తు చేస్తూ, తల్లి%–%బిడ్డ ఆరోగ్యానికి ప్రభుత్వం అన్ని సదుపాయాలు అందిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఆయన, ఆసుపత్రిలో వెంటనే వెయిటింగ్ హాల్ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న అంబులెన్స్ మరమ్మత్తులకు గురి అవుతున్నందున కొత్త అంబులెన్స్‌ను మంజూరు చేయాలని వైద్యాధికారి నారాయణరావు కోరారు. దీనిపై స్పందించిన డాక్టర్ కిరణ్ త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుంది.

**వైయస్సార్ పార్టీ మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి.**





**గుమ్మలక్ష్మీపురం, కొమరాడ నవంబర్ 28 పెన్ పవర్.** మండలంలో చోళపదం,కల్లికోట,గ్రామాలకు చెందిన వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు గత కొన్ని రోజుల క్రితం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి ఆయ కుటుంబాలను పరామర్శించి మీకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండతో నేనున్నానని బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ఆమె వెంట మండల ఎంపీపీ,కన్వీనర్, మల్లిబాబుమండల నాయకులు,ఎంపీటీసీలు, సర్పంచులు ఉన్నారు.

# ఇళ్ల మధ్యలో ప్రమాదంగా ఉన్న చెట్టు తొలగింపు





**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు 29:**జీవీఎంసీ13 వ వార్డు ఆపరేషన్ కాలనీలో ఉన్న మహా వృక్షం ఇళ్ల మధ్యలో ప్రమాదంగా ఉండడంతో తుఫాను భారీ వర్షాల సమయంలో ప్రజలు తీవ్ర భయాందోళనలకు లోనైనారని స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు వార్డు అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు. కార్యదర్శి తురకపూడి బాలస్వామి. ఎమ్మెల్యే వెలగపూడి దృష్టికి తీసుకువెళ్లగా సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు. శనివారం జీవీఎంసీ ఆర్టికల్చర్ విభాగ సిబ్బంది వృక్షాన్ని తొలగించారు. భారీ వృక్షం తొలగించడం పట్ల ఒకింత నిరాశ వ్యక్తిపరిచినప్పటికీ ప్రమాదంగా ఉన్న వృక్షాన్ని తొలగించడం పట్ల ప్రజలు భయాందోళనల నుండి బయటపడ్డారని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం,విద్యుత్ సిబ్బంది, టీడీపి మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి కర్రి మణి. తొలగింపును పర్యవేక్షించారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలి, రాజ్యాంగాన్ని రక్షించాలి



**-మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలి**

**-విదసం డిమాండ్**

**నర్సీపట్నం, పెన్ పవర్ (నవంబర్ 29)** :ప్రభుత్వరంగ సంస్థల్ని కాపాడాలని, రాజ్యాంగాన్ని కాపాడాలని విస్తృత దళిత సంఘాల ఐక్యవేదిక (విదసం) సంఘ రాష్ట్ర కన్వీనర్ భూసి వెంకటరావు అన్నారు. కుపరాల ఫ్రాన్సిస్ అధ్యక్షతన అనకాపల్లి జిల్లా విదసం మహాసభ స్థానిక ఒక ప్రైవేటు పాఠశాలలో శనివారం జరిగింది. ఎన్నికల్లో హామీలు అమలులో కూటమి వైఫల్యం చెందిందని , ఎస్సీలకు సంబంధించిన పథకాలు తిరోగమనంలో ఉన్నాయని, ఎస్సీ కార్పొరేషన్ లోన్లు జీవో మూసివేసారని, వ్యవసాయ కార్మికులకు మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటులో ఉపాధి కల్పించాలనీ, తదితర అంశాలపై నినాదాలు చేస్తూ పెద్ద బొడ్డేపల్లి అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీ నిర్వహించారు. సమావేశం అనంతరం నూతన నాయకత్వం ఎన్నుకున్నారు. కార్యక్రమం లో ప్రొఫెసర్ పౌలు, పాటల తూటా అతవ బాస్కర్, మహిళా సంఘాల నాయకులు బూసి పరమేశ్వరి, బొడ్డేపల్లి నుండి ఈరెల్లి దాసు,రాజాన అప్పారావు, నర్సీపట్నం నుండి నేతల నాగేశ్వరరావు, బలిఘట్టం నుండి అల్లంపల్లి లావణ్య, ఈశ్వరరావు కాగా మాకవరపాలెం నుండి మట్ల అప్పారావుని అధ్యక్షుడు గా ఎన్నుకున్నారు.

# వైసీపీ గాజువాక ఇంచార్జి దేవన్ ను కలిసిన నాయకులు



**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,నవంబర్ 29** జీవీయంసి 87వార్డు వైస్సార్సీపీ అధ్యక్షులు బొడ్డ గోవింద్ఆధ్వర్యంలో వైస్సార్సీపీ గాజువాక ఇంచార్జి తిప్పల. శ్రీనివాస దేవన్ రెడ్డి ని 87 వార్డ్ నాయకులు మర్యాదపూర్వకముగా కలిశారు. వైస్సార్సీపీ 87వ వార్డులో కష్ట పడి పార్టీ కోసము పనిచేసిన వార్డు నాయకులను 87వ వార్డు మెయిన్ కమీటి తో పాటుగా అన్ని విభాగల అనుబంధ కమీటి లను వేసి వైస్సార్సీపీ నాయకులు వైస్సార్సీపీ గాజువాక ఇంచార్జి తిప్పల. శ్రీనివాస దేవన్ రెడ్డి కి జాబితా అందజేశారు . గాజువాక బీసీ సెల్ అధ్యక్షులు చిత్రాడ వెంకటరమణ,ప్రగడ. శ్రీనివాసరావు,ముద్దపు. దామోదరావు,బొడ్డ. సన్యాసిరావు,గోనప. సన్యాసినాయుడు,దుగ్గపు. దానప్పలు,ప్రగడ. శంకరరావు,బొడ్డ. వెంకటసురి,బొండా. గోవిందరాజులు,గాలి. ఆనంద్, మురళి,గున్న. రామారావు, దాక. సత్తిబాబు,పూడి. శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు బంద్ నేపథ్యంలో భద్రాచలం రూట్ రాత్రి బస్సులు రద్దు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 29:**మావోయిస్టులు పిలుపునిచ్చిన బంద్ నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యగా భద్రాచలం వైపు వెళ్లే రాత్రి బస్సు సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ విశాఖ డిపో మేనేజర్ మాధురి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం రాత్రి నుంచి విశాఖ-సీలేరు-భద్రాచలం మార్గంలో నడిచే రాత్రి బస్సులు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు పేర్కొన్నారు.భద్రతా కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామని, అలాగే విశాఖ నుంచి సీలేరు వెళ్లే బస్సు సర్వీసును కూడా డిసెంబర్ 1 వరకు రద్దు చేస్తున్నట్టు డీఎం మాధురి స్పష్టం చేశారు. ప్రయాణికులు ఈ మార్పులను గమనించి సహకరించాలని ఆర్టీసీ అధికారులు సూచించారు.

# కేజీహెచ్‌లో షార్ట్ సర్క్యూట్ ఘటన

**ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్థల పరిశీలన**






**విశాఖ దక్షిణం పెన్ పవర్ నవంబర్ 29 :**కింగ్ జార్జ్ ఆసుపత్రి లోని కార్డియాలజీ విభాగం లో శనివారం చోటుచేసుకున్న షార్ట్ సర్క్యూట్ ఘటనపై దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ వెంటనే స్పందించారు. సమాచా రం అందుకున్న వెంటనే ఆసుపత్రికి చేరుకున్న ఆయన సంఘటన జరిగిన ప్రదేశాన్ని ప్రత్యక్షం గా పరిశీలించారు.అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే, ప్రాథమిక దశలో ఇది షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిందని తెలిసినట్లుగా పేర్కొ న్నారు. అదృష్టవశాత్తూ ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని వైద్యాధికారి వాణి గారికి సూచించారు.వైద్యులు లేదా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసు కోవాలని ఆయన స్పష్టం చేశారు. వైద్యరంగానికి కూటమి ప్రభుత్వం విస్తృత సహకారం అందిస్తు న్నప్పటికీ, కొంతమంది బాధ్యతారాహిత్యం ప్రదర్శిస్తున్నారన్న విషయాలు తమ దృష్టికి వచ్చాయని ఎమ్మెల్యే తెలిపారు.సదరు పరిశీలనలో స్థానిక నియోజకవర్గ నేతలు జీకే , వార్డు అధ్యక్షురాలు యజ్ఞశ్రీ, ఏఎంసీ ప్రిన్సిపాల్ సంధ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు..

- నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి
- సీలేరు ఎస్సై యాసీన్..




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,నవంబర్ 29:**విశాఖపట్నం ఫోర్ట్ ట్రస్టు వారు సిమ్స్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నారని సీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సీలేరు ఎస్ఐ యాసీన్ తెలిపారు. రెండు కేటగిరీలుగా ఉద్యోగాలకి అర్హతలు టెన్త్ క్లాస్, ఇంటర్ అలాగే ఐటిఐ చేసినవాళ్లు, డిప్లమో మెకానికల్ చేసిన వాళ్ళు మాత్రమే దీనికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మంగళవారం దరఖాస్తులు నేరుగా సీలేరు పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చి ఇస్తే పైన తెలిపిన ట్రైనింగ్ వారితో సంప్రదించి అర్హత కలిగిన వారికి తేదీ 8 నుంచి రెండు నెలలపాటు ఉచితంగా శిక్షణ ఇచ్చి ట్రైనింగ్ కాలంలో ఉచిత వసతి మరియు భోజనం కల్పిస్తామన్నారు.

ఈ రెండు నెలల శిక్షణ కాలం తర్వాత వివిధ ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.

# పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధికి కలెక్టర్ దృఢ సంకల్పం





## ఆటోనగర్ మధురవాడ పార్కుల్లో బస్టాప్‌లు, వసతుల విస్తరణకు ఆదేశాలు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 29 :**జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు జిల్లాకలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను కఠినంగా ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశంలో ఆయన పలు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు.సమావేశంలో ఆటోనగర్, మధురవాడ ఇండస్ట్రియల్ %ఉ% ఐటీ పార్కుల్లో పనిచేస్తున్న కార్మికుల సౌకర్యార్థం బస్టాప్‌ల ఏర్పాటు తక్షణం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పారిశ్రామిక ప్రాంతాల్లో తాగునీరు, రహదారు లు, పవర్‌లైన్లు వంటి మౌలిక సదుపాయాలు ఎటువంటి అంతరాయం లేకుండా అందుబా టులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు.

గాజువాక ఆటోనగర్ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న రోడ్ ఓవర్ బ్రిడ్జ్ (ఆర్‌వోబి) పనులను వేగవంతం చేసి జూన్ మొదటి వారంలో ప్రజల వినియోగానికి అందించాలని ఆర్‌అండ్‌బి శాఖకు సూచించారు. ఆటోనగర్ బి, డి బ్లాకుల్లో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను అత్యవసర ప్రాతిపదికన సరిచేయాలని విద్యుత్ శాఖను హెచ్చరించారు.కంచరపాలెం ఇండస్ట్రియల్ ఎస్టేట్ తాగునీటి సమస్యపై ఐలాకి వచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో వెంటనే చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ అధికారులకు సూచించారు. పీఎంఈజీపీ కింద మరిన్ని ప్రాజెక్టులు అమలులోకి రావాలంటూ పరిశ్రమల శాఖను ఆదేశించారు. ఎలక్ట్రిక్ ఆటోల పంపిణీపై కొత్తగా ప్రవేశపెట్టిన విధానం గురించి యువతలో అవగాహన పెంచాలని, వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు.ఇప్పటికే భూ కేటాయింపులు జరిగిన ప్రాంతాల్లో పరిశ్రమలు ఆరు నెలల్లోపు కార్యకలాపాలు ప్రారంభించకపోతే నోటీసులు జారీ చేయాలని ఏపీఐఐసీ అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. పీఎం విశ్వకర్మ యోజన, నానో పార్క్, ఎంఎస్‌ఎంఈ పార్కుల ఏర్పాట్లపై కూడా వివరంగా సమీక్ష జరిపారు. ఇటీవల సినర్జీస్ కాస్టింగ్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాలు కోల్పో యిన కార్మికులకు ఎంఎస్‌ఎంఈ పార్కులలో ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం వి.ఆదిశేషు, ఏపీఐఐసీ జడ్‌ఎం సింహాచలం, ఐలా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు మరియు పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# జీవీఎంసీలో 11 మంది ఉద్యోగుల ఉద్యోగ విరమణ



## ఉద్యోగులను ఘనంగా సత్కరించిన అధికారులు




**విశాఖపట్నం, పెన్ పవర్, నవంబర్ 29 :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో సుదీర్ఘకాలం బాధ్యతాయుతంగా సేవలందించిన 11 మంది ఉద్యోగులు శనివారం నాడు ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి మాట్లాడుతూ ఒక ఉద్యోగి తన సేవా కాలమంతా కుటుంబంతో గడిపిన సమయానికి మించి సంస్థ కొరకు కష్టపడి పనిచేస్తారని, అలాంటి వారి సేవలను గుర్తించి సన్మానించడం సంస్థ బాధ్యతగా భావిస్తామని అన్నారు.

**ఉద్యోగుల సేవలకు గౌరవార్హ సన్మానం..**

అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్. వర్మ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ అప్పలనాయుడు కలిసి జీవీఎంసీలో వివిధ విభాగాల్లో సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను ప్రత్యేకంగా సత్కరించారు. సన్మానం సందర్భంగా వారికి పూలమాలలు, నూతన వస్త్రాలు, జ్ఞాపికలు, ప్రావిడెంట్ ఫండ్ సుమారు రూ.12 లక్షల, 87వేలు చెక్కులు అందజేశారు.

**ఉద్యోగ విరమణ పొందినవారు..**

కార్యక్రమంలో మొత్తం 11 మంది ఉద్యోగులు సేవ నివృత్తి పొందారు. వారిలో ముఖ్యులు జోనల్ కమిషనర్ కె.కనక మహాలక్ష్మి, మజ్దూర్ బి.పైడిరాజు, పీహెచ్ వర్కర్ బి.అప్పారావు, మరో 8 మంది పౌరసేవా పీహెచ్ వర్కర్లు, వీరి సేవలను ప్రత్యేకంగా పేర్కొంటూ, భవిష్యత్తులో వారికి ఆరోగ్యం, ఆనందం, శాంతి నిండిన జీవితాన్ని గడపాలని అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో జివిఎంసీ సూపరింటెండెంట్లు రియాజ్, ఈటి శ్రీనివాసరావు, జేమ్స్ యూనియన్ నాయకులు, జీవీఎంసీ ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు ఉద్యోగ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# ఏఓబి లో అప్రమత్తం..!



**నేడు మావోయిస్టులు భారత్ బంద్.**

**అర్ధరాత్రి బస్సులు నిలిపివేత**

**సీలేరులో వాహన తనిఖీలు**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 29:**ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుల్లో మరోసారి పోలీసు బలగాలు అప్రమత్తమయ్యారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మావోయిస్టు పార్టీ బంద్ కు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు వాహన తనిఖీలను చేపట్టారు. ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల్లో రాకపోకలపై అనుమానిత వ్యక్తులను తనిఖీలు నిర్వహిస్తూ ఎస్సై యాసిన్ సిఆర్పిఎఫ్ సిబ్బందితో కలిసి పహారా కాస్తున్నారు.విశాఖపట్నం నుంచి సీలేరు మీదుగా అంతర్ రాష్ట్రాలకు వెళ్లే బస్సు సర్వీసులను బంద్ నేపథ్యంలో నిలిపివేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.



# ఆదివాసికి అనుమతులు - ఆదాయాలు ఆదివాసేతరులకు

## క్వారీల పేర కోట్లల్లో లాభార్జన - 1/70 చట్టం పూర్తిగా నిర్వీర్యం

## బినామీలను నివారించాల్సిన అధికారులు కాసుల కై ఆరాటం



**పాడేరు, పెన్ పవర్, నవంబర్ 29:**అల్లూరి సీతారామరాజు జిల్లాలో మైనింగ్ పేరుతో రోజురోజుకు బినామీ వ్యవస్థ పెద్ద ఎత్తున పెరిగిపోతుందని,గిరిజన చట్టాలని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని అధికారులపై జల్లి రాజబాబు మండిపడ్డారు. ఆయన పత్రిక మిత్రులతో మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో జి.మాడుగుల మండలంలో కంబాలబయలు వద్ద ఉన్న క్వారీ పై అనేక పత్రిక కథనాలు వస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో అమాయక గిరిజనుల పేరిట మైనింగ్ అనుమతులు తీసుకొని కోట్లాది రూపాయలు గిరిజనేతరులు లాభాలు పొందడంతో పాటుగా ఎవరైతే అనుమతి పొందిన గిరిజనుడు ఉన్నాడో వారికి పూర్తి స్థాయి విషయాలు తెలియపరచకపోవడం మరియు స్థానిక గిరిజనులను మాయమాటలతో మోసం చేయడం మరి ప్రదానంగా ఆకు పచ్చని గిరిజన ప్రాంతాన్ని పూర్తిగా కలుషితం చేయడం, త్రాగే నీరుని కలుషితం చేయడం, పంట పొలాలను బూడిద పాలు చేయడం, క్వారీలకు ఆనుకొని ఉన్న స్థానిక గిరిజన ఆవాసాలను ధ్వంసం చేయడంలో గిరిజనేతరులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం మన గిరిజనులను, మన ప్రాంత విలువైన సంపదని దోచుకోవడం జరుగుతుందని అన్నారు. దీనికి ఉదాహరణ డి.ఈశ్వరరావు పేరుతో గిరిజనేతరులు మైనింగ్ అనుమతులు తీసుకొని మైనింగ్ అనుమతులకు మించి మైనింగ్ చేయడం వలన సంబంధిత అధికారులు 11 కోట్లకు పైబడి జరిమానా విధించినప్పటికీ దాని నుండి తప్పించుకోవడానికి ప్రభుత్వ ఖజానాకు గండి పెట్టే విధంగా వారు ప్రభుత్వ పథకాల అవసరాల నిమిత్తం వాటిని వినియోగించామని తప్పుడు సమాచారాన్ని అందించి మైనింగ్ అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ ఖజానాకు గండి పెట్టడం జరిగిందని అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయని అన్నారు. ఈ విధంగా మరల కిముదు సింహాద్రి పేరుతో అదే ప్రాంతంలో క్వారీ అనుమతులు పొంది మరల క్వారీని ప్రారంభించారని స్థానిక అమాయక గిరిజనులకు ఆశ చూపించి గిరిజనేతరులు కోట్లాది రూపాయలు కూడేసుకుంటున్నారని అన్నారు. ఇలాంటి దోపిడీ విషయాలని గిరిజనులు తెలుసుకునే దానికి అవకాశం కల్పించకుండా మైనింగ్ అధికారులు గిరిజనేతరులకు వత్తాసు పలుకుతూ సమాచారాన్ని అడిగిన వారిపై దురుసుగా మాట్లాడంతో పాటు పొంతన లేనివిధంగా మాట్లాడడం కూడా జరిగిన సందర్భాలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 1/70 చట్టం పటిష్టంగా ఉండాల్సిన ఈ ప్రాంతం పూర్తిగా నిర్వీర్యం అయిపోవటానికి కేవలం అధికారుల యొక్క మద్దతు అని ఆయన మండిపడ్డారు. లంచాలకు ఆశపడి గిరిజన చట్టాలని మరియు ఈ గిరిజన ప్రాంతాన్ని పూర్తిగా సర్వ నాశనం చేయడానికి గిరిజనేతరులతోపాటు జిల్లా స్థాయి అధికారులు కంకణం కట్టుకున్నట్టుగా అనిపిస్తుందని ఆరోపించారు. జి మాడుగుల మండలంలో కంబాలబయలు క్వారీ పై విధించిన జరిమానా రుసుమును ఏ విధంగా లెక్కలు చూపించారో కచ్చితంగా వివరాలను తెలుసుకొని ప్రజల ముందు పెడతామని, అది కేవలం ప్రభుత్వ అభివృద్ధి కార్యకలాపాలకు మాత్రమే కాకుండా తమ లాబాలు కోసం అక్కడ మైనింగ్ ని ఏ విధంగా వినియోగించుకున్నారో అందరికీ తెలుసునని ఆ విషయాన్ని బహిర్గతం చేసి స్థానిక గిరిజనులను మోసం చేస్తున్న మైనింగ్ మాఫియా పై మరియు గిరిజనేతరుల ఆగడాలకు కళ్ళెం వేయక తప్పదని అన్నారు. ఇలాంటి మోసపూరితమైన సంఘటనలపై గిరిజనులు పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతారని తెలియజేశారు. మరి ముఖ్యంగా వరుస కథనాలతో ప్రచురితమైన కంబాలబయలు క్వారీ అనుమతి పొందిన వారి ఆర్థిక పరిస్థితిపై విచారణ జరిపి ప్రభుత్వానికి జమ చేయాల్సిన జరిమానా డబ్బులు ఏవిధంగా లెక్కలు చూపించారని తెలుసుకుంటామని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం అనుమతి పొందిన కిముదు సింహాద్రి యొక్క ఆర్థిక పరిస్థితి పై విచారణ జరపాలని, గిరిజనేతరులు ఈ యొక్క క్వారీల విషయంలో భాగస్వామ్యులు అయి ఉంటే వారిపై కచ్చితంగా సంబంధిత చట్టాలని బనాయించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు.స్థానికంగా క్వారీని నిర్వహణను వ్యతిరేకిస్తున్న గిరిజన ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నామని డిమాండ్ చేశారు. ఇలాంటి బినామీ మైనింగ్ వ్యవస్థపై గిరిజన ప్రజలు వ్యతిరేకించాలని కోరారు.

# అయ్యన్న కనుసన్నల్లో భూ దందా



- ఆ ఇద్దరు సర్పంచ్ లే కీలకం
- తూతూ మంత్రంగా గ్రామసభ
- మాజీ ఎమ్మెల్యే గణేష్ ఆరోపణ

**నర్సీపట్నం, పెన్ పవర్ (నవంబర్ 29)** :బినామీ పేర్లతో అయ్యన్నపాత్రుడు భూ దోపిడికి పాల్పడుతుంటే రెవెన్యూ అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆరోపించారు. పెదబొడ్డేపల్లి వైసీపీ కార్యాలయంలో శనివారం ఉదయం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకవరపాలెం మండలం రాచపల్లి రెవెన్యూ పరిధిలోని పరిశ్రమలు వస్తుండడంతో ఇదే అదునుగా భావించి కూటమి నాయకులు బినామీ పేర్లతో కోట్లాది రూపాయలు విలువచేసే భూమి దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. పరిశ్రమలకు మేము వ్యతిరేకం కాదని , పరిశ్రమలు వస్తే చుట్టుపక్క గ్రామ ప్రజలకు జీవనోపాధి దొరుకుతుందన్నారు. అధికారులు తూతూ మంత్రంగా గ్రామసభ నిర్వహించి భారీ భూ దోపిడీకి అధికార యంత్రాంగం సహకరిస్తుందన్నారు. దీనిపై గతంలో సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరగా గతంలో ఇచ్చిన సమాచారానికి , ప్రస్తుతం సమాచార హక్కు చట్టం ద్వారా ఇచ్చిన సమాచారానికి పొంతన లేదని పేర్కొన్నారు. పరిశ్రమల కోసం భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరహారం పూర్తిగా చెల్లించకుండా మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు చెల్లించడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు పూర్తిగా నష్టపరిహారం జగన్ ప్రభుత్వం చెల్లించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏ కంపెనీ వస్తుందో, ఏ రేటుకు భూములు తీసుకుంటున్నారో, ఏ వివరాలు చర్చించకుండానే గ్రామసభను ముగించారని అన్నారు. గ్రామసభలో ఎక్కడ టిడిపి నాయకుల స్కామ్ వివరాలు బయటపెడతారోనని కంగారుగా సభను ఆర్డీవో ముగించారని విమర్శించారు. మాకవరపాలెం మండలం శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామనాయుడు, భీమబోయినపాలెం సర్పంచ్ నందకిషోర్ ఈ స్కామ్ లో కీలకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ స్కాంపై మరింత లోతుగా పరిశీలన చేసి రానున్న రోజుల్లో ఈ భూధందాను ప్రజల్లోకి తీసుకెళ్తామని గణేష్ మీడియాతో అన్నారు. ఈ కార్యక్రమంలో మాకవరపాలెం ఎంపిపి సర్వేశ్వరరావు , పార్టీ అధ్యక్షులు సిహెచ్ వెంకటరమణ , మాజీ ఎంపీపీ ఆర్. సత్యనారాయణ , మాజీ పార్టీ అధ్యక్షులు ఆర్ వాసు , నియోజవర్గ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు బి. గోవిందు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముళ్ళు నిర్వహణ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 29:**మన్యం శబరిమలైగా ప్రసిద్ధి చెందిన సీలేరు అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం ఘనంగా మాల ధారణ పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. కార్తీక మాసంలో 41 రోజులు భక్తిశ్రద్ధతో మాలధారణ, పీఠ పూజలు నిర్వహించిన అయ్యప్ప స్వాముల దీక్ష ఈరోజుతో ముగిసింది. ఈ సందర్భంగా సుమారు 50 మంది అయ్యప్ప స్వాములు ఇరుముళ్ళు ఆలయంలో కట్టుకొని, సీలేరు నుంచి శబరిమలైకు బయలుదేరారు. గ్రామంలో ఉన్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప నామ స్మరణలో భాగమయ్యారు. స్వాములు ముందుగా గ్రామంలోని పలు ఆలయాలను దర్శించుకొని, అనంతరం శబరిమలై కోసం బయలుదేరారు.

# కేజీహెచ్‌లో వరుస ప్రమాదాలు







- కూటమి నిర్లక్ష్య పాలనకు నిదర్శనం
- కార్డియాలజీ అగ్ని ప్రమాదంపై వాసుపల్లి గణేష్ కుమార్ తీవ్ర ఆక్షేపణ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 29** :ఉత్తరాంధ్ర ప్రజలకు ప్రాణాధారమైన కింగ్ జార్జ్ ఆసుపత్రిలో 12 గంటలపాటు విద్యుత్ అంతరాయం ఘటన మరిచిపోకముందే కార్డియాలజీ విభాగంలో జరిగిన షార్ట్‌సర్క్యూట్ అగ్నిప్రమాదం కూటమి ప్రభుత్వ వైఫల్యాన్ని మరోసారి బయటపెట్టిందని దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

శనివారం ఉదయం జరిగిన ఘటన స్థలాన్ని వైసీపీ శ్రేణులతో కలిసి సందర్శించిన ఆయన, వైద్యసిబ్బంది, రోగుల బంధువుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,వైసీపీ ప్రభుత్వ హయంలో రూ.500 కోట్లతో కేజీహెచ్‌ను పూర్తిగా మోడరన్ ఆసుపత్రిగా తీర్చిదిద్దాం. అన్ని విభాగాల్లో ఆధునాతన పరికరాలు, అత్యాధునిక సదుపాయాలు కల్పించాం. గత వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజనీకి చెందిన శంకుస్థాపన శిలాఫలకాలే దీనికి సాక్ష్యమన్నారు అని వాసుపల్లి తెలిపారు.కానీ కూటమి ప్రభుత్వం చేపట్టిన నిర్లక్ష్యం కారణంగానే ఇవి వరుసగా ఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఫైర్ సేఫ్టీ యూనిట్లు ఉన్నా పనిచేయకపోవడం అత్యంత దారుణం అని ?పడ్డారు. ఆసుపత్రిలో ప్రత్యేక ఫైర్ ఇంజిన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ కేజీహెచ్ సూపరింటెండెంట్ ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ మధ్య పూర్తిస్థాయి సమన్వయం లేకపోవడం వల్లే పరిస్థితి దారుణంగా మారుతోంది. వెంటనే సమీక్ష జరిపి బాధ్యతలు స్పష్టపర్చాలి అని వాసుపల్లి గణేష్ అన్నారు.

అంతేకాదు రోగులకు అసౌకర్యం కలిగితే వైసీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కనకమహాలక్ష్మి అమ్మవారి దయ వల్లే పెద్ద ప్రమాదం తప్పిందని వ్యాఖ్యానించారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కార్పొరేటర్ చెన్నా జానకి రామ్, జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్ రాజు, బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, వార్డు అధ్యక్షులు పీతల వాసు, రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి కంటుముచ్చు సాగర్, వాణిజ్య విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ చోడిపల్లి శివ, దక్షిణ నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు బెవరా మహేష్, యూత్ ప్రెసిడెంట్ చేపల నూకరాజు (బుడ్డి), స్టేట్ మేధావులు విభాగం సెక్రటరీ ఈతలపాక విజయ్, సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యాం, జిల్లా ఎస్సీ విభాగం వైస్ ప్రెసిడెంట్ కోన శంకర్, జిల్లా యూత్ సెక్రటరీ సంతోష్, వేణు, జిల్లా సెక్రటరీ రామరాజు, 30వ వార్డు మహిళా అధ్యక్షురాలు రాము, స్టూడెంట్ ప్రెసిడెంట్ వి.టి.కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పొరుగు వారి హక్కుల ఉద్యమాన్ని చేపడుదాం

**సత్ప్రవర్తనతో సమాజానికి ప్రేమా, శాంతి, మానవత్వం పంచుదాం**





**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 29:-** చింతపల్లి క్యూబా మసీదులో శనివారం జరిగిన కార్యక్రమంలో పొరుగువారు.. ఆదర్శ సమాజం అనే నినాదంతో జరిగిన పొరుగు వారి హక్కుల ఉద్యమాన్ని చేపట్టి సత్ప్రవర్తనతో సమాజానికి ప్రేమ, శాంతి, మానవత్వం పంచుదామని జమాతే ఇస్లాం హిందూ సభ్యుడు హమీద్ అన్నారు. స్థానిక ముస్లిం కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు షేక్ మీరా సాహెబ్, ఉస్మాన్, మత గురువు సహిద్ లతో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ పొరుగు వారి పట్ల సత్ప్రవర్తనకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఒక ముస్లిం తన పొరుగు వారికి మంచి వ్యక్తి కావాలన్నారు. పొరుగింటి వాతావరణం మంచిగా ఉండాలన్నారు. ఇరుగుపొరుగు వారితో మానవతా సంబంధాలు, సామాజిక ఐక్యత అవసరం అన్నారు. పొరుగింటిని మన ఇంటి మాదిరిగా భావించాలన్నారు. స్వార్థం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీలో రామన్న దొర సేవలు మరువలేనివి



**రామన్న దొర దశదినకర్మ కార్యక్రమం**

**సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ**

**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 29 :-**సిపిఐ పార్టీ సీనియర్ నేత కీర్తిశేషులు బచ్చల రామన్న దొర జీవితం భావితరాలకు ఆదర్శం కావాలని సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. దివంగత బచ్చలి రామన్న దొర దశదినకర్మకు ఆ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు తో కలసి విచ్చేసిన ఆయన ముందుగా రామన్న దొర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రామన్న దొర మూడు దశాబ్దాలకు పైగా సిపిఐ పార్టీలో అనితరసాధ్యమైన ఎన్నో ఉద్యమాలలో కీలకంగా వ్యవహరించారన్నారు. ప్రజా క్షేమమే పరమావధిగా పనిచేసిన వ్యక్తి రామన్న దొర అన్నారు. సర్పంచ్ కావాలనే తన చిరకాల వాంఛను తన సతీమణి సన్యాసమ్మ ద్వారా తీర్చుకున్నాడన్నారు. వయోభారంతో మృతి చెందిన రామన్న దొర అజరామరుడన్నారు. ఆ కుటుంబానికి సిపిఐ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఎంతో చిత్తశుద్ధితో పార్టీ కోసం పనిచేసిన రామన్న దొర వంటి వ్యక్తిని కోల్పోవడం ఈ ప్రాంతానికేగాక, ముఖ్యంగా ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన జీవితాన్ని భావితరాల వారు ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామన్న దొర కుమారుడు బచ్చల బొజ్జన్న దొర, కుటుంబ సభ్యులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వేదికపై మెరుస్తున్న

- విశాఖకు చెందిన డాక్టర్ సునీత సారి
- ఆల్టర్నేటివ్ మెడిసిన్‌లో నార్త్ అమెరికా అజ్టెకా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 29** :మానవాళికి అత్యంత సురక్షితమైన చికిత్సా విధానాలను అందించే ఆల్టర్నేటివ్ మెడిసిన్ రంగంలో విశేష సేవలు అందిస్తున్న విశాఖపట్నం వైద్య నిపుణురాలు డాక్టర్ సునీత సారి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. నార్త్ అమెరికా లోని ప్రతిష్టాత్మక మెడిసినా ఆల్టర్నేటివా అజ్టెకా యూని వర్సిటీ వారు ఆమెకు అత్యున్నత డాక్టరేట్ ను ప్రదానం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆమె, బ్రెయిన్ స్ట్రోక్ వంటి ప్రాణాంతక వ్యాధులపై ఆల్టర్నేటివ్ మెడిసిన్ ద్వారా తాను చేసిన పరిశోధనల్ని గుర్తించి ఈ డాక్టరేట్ లభించిందని తెలిపారు. ఆధునిక వైద్యం ద్వా రా అనేక వ్యాధులు తగ్గుతున్నప్పటికీ వాటి వల్ల అనేక కొత్త అనారోగ్య సమస్యలు ఉత్పన్న మవుతున్నాయని పేర్కొన్నారు. వీటికి పరిష్కా రంగా ఆక్యుపంచర్, ఆక్యుప్రెషర్, హిజామా సహా మొత్తం 52 రకాల సురక్షితమైన చికిత్సా విధానాలు తాను అందిస్తున్నానని వివరించారు.నవంబర్ 24 నుంచి 26వ తేదీ వరకు శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగిన వరల్డ్ కాంగ్రెస్ వైద్య సదస్సులో పాల్గొని పలు పరిశోధనా పత్రాలు సమర్పించినట్టు తెలిపారు. ఇందులో తన కృషిని గుర్తించిన సన్ఫో గ్లోబల్ ఫెడరేషన్ వారు ఆమెకు సన్ఫో సపోర్టివ్ ఫెలోషిప్ ను ప్రదానం చేశారు. అలాగే ట్రెడిషనల్ మెడిసిన్ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీతో పాటు సన్ఫో ఇంటర్నేషనల్ లైఫ్ ఫెలోషిప్ అవార్డు%–%2025 కూడా అందుకున్నట్టు వెల్లడించారు.ఆంధ్ర, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఈ ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సుకు ఐదుగురు మాత్రమే ఎంపిక కానప్పుడు, అందులో విశాఖపట్నం నుంచి తాను ఒక్కడినే పాల్గొనడం గర్వకారణమని డాక్టర్ సునీత పేర్కొన్నారు. అదనంగా, ది ఓపెన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఫర్ కాంప్లిమెంటరీ మెడిసిన్స్ విభాగం నుంచి కూడా పలు అవార్డు లు రావడం తనకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు.

ఆల్టర్నేటివ్ మెడిసిన్ రంగంలో భారత స్థాయిని ప్రపంచ దృష్టికి తీసుకెళ్లడమే తన లక్ష్యమని డాక్టర్ సునీత తెలిపారు.

## టీడీపీలోంచి వైదొలగి.. కాంగ్రెస్ లోకి పలువురు చేరిక..



**గుమ్మలక్ష్మీపురం నవంబర్. 28.పెన్ పవర్.**కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పార్టీ పెద్దలు పిలుపుమేరకు గుమ్మలక్ష్మీపురం మండలంలో గల ఆయా పార్టీలలోంచి కొందరు కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేయడమైనది. ఇందులో భాగంగా సంఘటన్ సృజన్ అభియాన్ (ఎస్ఎస్ఏ) కార్యక్రమాన్ని పురస్కరించుకొని చేపట్టిన కార్యక్రమంలో కురుపాం నియోజక వర్గం కో - ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఇందుకు గాను ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్ చేతుల మీదుగా పార్టీ కండువాలను వేసి పార్టీ లోకి ఆహ్వానించారు.కాగా వీరిలో ఎల్విన్ పేట గ్రామానికి చెందిన పాలక సంపత్ కుమార్(అరకు పార్లమెంట్ పోల్ మేనేజ్మెంట్ డైరెక్టర్)టిడిపి నుంచి వైదొలగి కాంగ్రెస్ లోకి రాగా.గంటా రాహుల్ సాయి,యువజన సంఘాల ప్రతినిధి అలాగే బిడ్డిక శ్రీధర్ వైఎస్ఆర్సీపీ అభిమాన కుటుంబాలలోంచి రావడమైనది.వీరి చేరికను పిసిసి ఇన్చార్జి జగత శ్రీనివాస్,అరకు పార్లమెంట్ అధ్యక్షులు శతాక బుల్లిబాబు అని అధికారికంగా ఆమోదించడమైనది ఈ కార్యక్రమంలో కురుపాం మండల కాంగ్రెస్అధ్యక్షుడు మీసాల ఫ్రాన్సిస్,గుమ్మలక్ష్మీపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోలక జయరాం లతో బాటుగా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ పలువురు పార్టీ కార్యకర్తలున్నారు.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో





**విశాఖ పెన్ పవర్ నవంబర్ 29**

డిస్ట్రిక్ట్ వి 004జె గవర్నర్ ఏ ఎన్ బి వి ఎన్ కమల శ్రీఅధ్యక్షతన టీటీడీ కళ్యాణమండపం ఎం వి పి విశాఖపట్నం నందు విశ్వశాంతి కోసం కలియుగ దైవం అయిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగినది సదరు కార్యక్రమానికి వాసవి జాగృతి ఇంటర్నేషనల్ అధ్యకుడు తిరువీధి వేణుగోపాల్ కార్యదర్శి నాగసూరి మురళీ డిస్ట్రిక్ట్ కేబినెట్ సెక్రటరీ చక్కా బంగార్రాజు , కోశాధికారి మానేపల్లి సుగుణకుమార్, వైస్ గవర్నర్ లు కె ఎస్ రామారావు, పి సాంబమూర్తి , ఐసీసీ ఆఫీసర్ వి ఈ గుప్తా, ఏ సునీత దేవి, ఆర్ సి లు జెడ్ షి లు క్లబ్స్ పి ఎస్ టి లు మరియూ పలువురు రాజకీయ నాయకులు సదరు కార్యక్రమానికి హాజరు అయి స్వామి వారి కళ్యాణం తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగినది

## స్కూల్, కాలేజ్ బస్సులపై రెండో రోజు కొనసాగుతున్న ఆర్టీవో తనిఖీలు






**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 29.** తాడేపల్లిగూడెం ఆర్టీవో కార్యాలయ అధికారుల ఆధ్వర్యంలో స్కూల్, కాలేజ్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు రెండో రోజు కూడా కొనసాగాయి. విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. తనిఖీ కార్యక్రమంలో భాగంగా వాసవి ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన 80 బస్సులను పరిశీలించగా, అందులో 19 బస్సుల్లో పలు లోపాలను గుర్తించి నోటీసులు జారీ చేసినట్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సురేంద్ర సింగ్ నాయక్ తెలిపారు. ఈ బస్సుల్లో ఎమర్జెన్సీ డోర్లు సరిగా పనిచేయకపోవడం, ఫైర్ సిలిండర్లు పని చేయకపోవడం, మెడికల్ కిట్స్ లేకపోవడం వంటి లోపాలు ఉన్నట్లు గుర్తించినట్లు ఆయన చెప్పారు.

విద్యార్థుల ప్రాణ భద్రత కోసం ఎలాంటి రాజీ ఉండదని, ఫిట్‌నెస్ లేని బస్సుల యాజమాన్యాలకు కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్‌వీఐ స్పష్టం చేశారు. సూచనలు పాటించని యాజమాన్యాలపై బస్సులను సీజ్ చేసే అవకాశమున్నట్లు హెచ్చరించారు.

విద్యార్థుల రవాణా వ్యవస్థ మరింత సురక్షితంగా ఉండేందుకు ఈ తనిఖీలు ఇంకా కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## చిరు వ్యాపారులు ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ సద్వినియోగం చేసుకోవాలి.

ఏపీఎం, శరకణం వేదకుమారి



**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 29:** మండలంలోని చిరు వ్యాపారస్తులు డిసెంబర్ 2 న నిర్వహించే మలి విడత ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను సద్వినియోగం చేయించుకోవాలని కిర్లంపూడి ఏపీఎం శరకణం వేదకుమారి పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కిర్లంపూడి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో డిసెంబర్ 2న మంగళవారం ఉదయం 10 గంటల నుండి చిరు వ్యాపారస్తులకు ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు,ఏపీడీఐసి ద్వారా సర్టిఫికెట్లు ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న చిరు వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం, శరకణం వేదకుమారి పిలుపునిచ్చారు.

## అడ్డతీగల లో ఉపాధ్యాయ క్రీడా పోటీలు..



**అడ్డతీగల, పెన్ పవర్, నవంబర్ 29 :** మండల కేంద్రమైన అడ్డతీగల లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయుల క్రీడా పోటీలు జరిగాయి. ఎంఈఓ రమేష్.శ్రీనివాస్ రావు ల ఆధ్వర్యంలో క్రికెట్, త్రో బాల్, విభాగాల్లో ఉపాధ్యాయులు తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడలు ఉపాధ్యాయులకు ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా, క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక భూమిక పోషిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు . ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల పని ఒత్తిడిని తగ్గించేందుకు, కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల ప్రకారంనిర్వహిస్తున్నారన్నారు. మండలస్థాయి క్రీడా పోటీల్లో విజేతలకు డివిజన్ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభఅధారంగా పాల్గొనే అవకాశం ఉంటుందని, ఎంఈఓ2 శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో మండల విద్యా అధికారులు, కొట్టం పాలెం హెచ్ఎం కుసలన్న ,మండల పిడి కోఆర్డినేటర్ బి. మల్లేశ్వరరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాల ఉపాధ్యాయ,ఉపాధ్యాయురాలు, పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమం.



**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 29:** కే.గంగవరం మండలం పామర్రు మరియు కూళ్ళ గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, సేవలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్తున్నామని తెలిపారు. రైతులకు ఏవైనా సమస్యలు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వ్యవసాయ సొసైటీల ద్వారా అవసరమున్న రైతులకు బరకాల పంపిణీకి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి.నాగకుమార్, కె గంగవరం మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి,అముజూరు మరియు ఊడిమూడి వ్యవసాయ సొసైటీ చైర్మన్లు పెంకే గోవిందరాజు,గాలి మకరజ్యోతి వెంకటేష్, కూటమి నాయకులు మర్రివాడ సూరిబాబు,చిట్టూరి రామమోహనరావు,వివిఎ హరిబాబు,భూషణం తదితరులు పాల్గొన్నారు.

## 19 వ నేషనల్ జాంభోరి కి రాజమండ్రి స్కౌట్ అండ్ గైడ్స్ ఎంపిక



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,నవంబర్ 29** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతిష్టాత్మకంగా లక్నో లో ఈనెల 23 నుండి 29 వరకు నిర్వహించిన 19 వ నేషనల్ జంభోరే 2025 డైమండ్ జూబ్లీ క్యాంపు భారత్ భారత్ స్కౌట్స్ విద్యార్థులు ఎంపిక అయ్యారు. వికసిత్ యువ, వికసిత్ భారత్ అనే నేపథ్యంలో జరిగిన జంబోరి ప్రారంభోత్సవంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉత్తర్ ప్రదేశ్ గవర్నర్ ఆనందిబెన్ పాటేల్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమం చివరి రోజు భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము హాజరయ్యారు. ఈ జంభోరి లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతో ఉత్సాహంగా పాల్గొనారు. ఈ ప్రతిష్టాత్మకమైన జంభోరి లో వివిధ అంశాల్లో పాల్గొని తమ తమ ప్రతిభ చూపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రదర్శనలలో యోగ క్లాసికల్, జానపద నృత్యాలు, ఫుడ్ ప్లాజా, కార్యక్రమాల్లో లో పాల్గొన్నారు. ఈ జంభోరి కి సౌత్ సెంట్రల్ రైల్వే రాజమ%శీ%ద్రి నుంచి ఎంపికయినా స్కౌట్స్ అండ్ గైడ్స్ వి సాత్విక,ఏ హర్ష, కె రిషిత పి బి వి ఎస్ కల్యాణ్, ఎం చందన్ సాయి ఎంపికయ్యారు. ఈ జంభోరి కి విజయవాడ జిల్లా నిర్వాహకులు ఎం గోపాల్ కృష్ణ, సౌజన్య ,జిల్లా శిక్షణ నిర్వాకులు అప్పలరాజు , పద్మ ఆదర్వ్యం లో విజయవంతం గా ముగిసింది.

## డిసెంబర్ 14న రామానుజన్ మ్యాథ్స్ ఛాలెంజ్ టెస్ట్

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 29:** జగ్గంపేట శ్రీ అమృత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో డిసెంబర్ 14వ తేదీన రామానుజన్ మ్యాథ్స్ ఛాలెంజ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఛాలెంజ్ టెస్ట్ లో రెండవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. ఈ ఛాలెంజ్ టెస్ట్ కు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.100 అని తెలిపారు. డిసెంబర్ 14వ తేదీన శ్రీ అమృత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఉదయం 10:30 నుంచి 12:00 వరకు టెస్ట్ జరుగుతుందన్నారు. ఈ టెస్టులో విజయం సాధించిన వారికి డిసెంబర్ 22న బహుమతి అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 10వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9912388893, 9912388892, 9912388891, 9666281757 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## ఎస్సైసుబ్రహ్మణ్యంను పరామర్శించిన సువర్ణ రాజు



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 29.** దేవరపల్లి ఎస్సై సుబ్రహ్మణ్యంను జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు, పలువురు జనసేన నాయకులు శనివారం కలిశారు. ఎస్సై పితృమూర్తి సత్యనారాయణ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు ఎస్ఐ స్వగ్రామైన ముమ్మిడివరం వెళ్లి ఆయన్ను కలిసి పరామర్శించి ఓదార్చారు. మృతుడు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పోసి వెంకటరత్నం, పాండు, మణికంఠ, కడలి జగదీష్, బసవ వీరభద్రం తదితరులు ఉన్నారు.

## కోటిపల్లిలో విజ్ఞాన భారతి పాఠశాలలో సప్తశక్తి సంఘం కార్యక్రమం.



**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 29:** కె గంగవరం మండలం కోటిపల్లి విజ్ఞాన భారతి పాఠశాలలో సప్తశక్తి సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షురాలు సత్యదేవి, వక్త పద్మావతి,ముఖ్య అతిథిగా రామచంద్రపురం మున్సిపల్ చైర్‌పర్సన్ జి. శ్రీదేవి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వ్యక్తులు మాట్లాడుతూ మహిళల గొప్పతనం,వారి పాత్ర సమాజ నిర్మాణంలో కీలకమని పేర్కొన్నారు. స్త్రీలు కుటుంబానికి,సమాజానికి వెన్నెముకలాంటివారని,వారి సాధికారత సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని వివరించారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని కూడా పాల్గొన్నవారు విశదీకరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీదేవిని పాఠశాల చైర్మన్ కర్రి చిట్టిబాబు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ముఖ్య వ్యక్తులు మరియు అధ్యక్షురాలిని కూడా సంఘం తరఫున సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్రి చిట్టిబాబు,గొడవర్తి రాయుడు,చెల్లె నాగేశ్వరరావు,పట్నాల శ్రీను, మాచరరావు, గాదంశెట్టి శ్రీధర్,కరస్పాండెంట్ బి.శివరావు,ప్రధానోపాధ్యాయులు పి.శ్రీ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, వైసిపి ఇన్చార్జి తోట పరామర్శ



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 29:** జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామానికి చెందిన కాపవరపు నుకాపతిరావు ఇటీవల ప్రమాదంలో మరణించారు. శనివారం నూకాపతి కుటుంబాన్ని జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రి తోట నరసింహం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ముందుగా నూకాపతి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట జగ్గంపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి వరపుల సూరిబాబు, జగ్గంపేట నియోజకవర్గ శ్రామిక విభాగం అధ్యక్షుడు గుర్రం మహాలక్ష్మి, జగ్గంపేట టౌన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపవరపు ప్రసాద్, గట్టి సతీష్ , రెడ్డి మోక నాయుడు, కాటుమల్ల రవి, జగతం మణిదీప్ , రావుల సురేష్ కుమార్, బండి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# రాజానగరం నియోజకవర్గ ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష..



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 29:** రాజానగరం నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అధికారులకు దశానిర్ధేశం చేశారు. శనివారం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కార్యాలయం నందు నియోజకవర్గం ఇరిగేషన్ అధికారులు మరియు పుష్కర, తొర్రిగడ్డ, చాగల్నాడు, వెంకట నగరం పథకాల చైర్మన్లు, వైస్ చైర్మన్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా గ్రామాల్లో గుర్తించిన సమస్యలతోపాటు, అత్యవసర పనులపైనా, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులపైనా సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ప్రధానమైన రైతులకు సాగునీరు, కాలువల అభివృద్ధి, చెరువుల అభివృద్ధి వంటి అత్యవసర పనులపై ఎమ్మెల్యే సమీక్షించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడవద్దు అని సూచించారు. ఎక్కడైనా నాణ్యత లోపిస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాబోయే పంట సమయానికి సాగునీరు అందించే విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా మరమ్మత్తులు, పంట కాలువల పూడిక తీత పనులు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు తమకున్న ఇబ్బందులు, తమ ద్వారా జరుగుతున్న పనులు, ప్రతిపాదించాల్సిన పలు ముఖ్యమైన అభివృద్ధి పనులు వంటి అంశాలపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దృష్టికి తెచ్చారు. అన్నిటి పైన సుదీర్ఘంగా సమీక్షించిన అనంతరం రైతాంగానికి సాగునీరు అందించడంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఎక్కడా రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆదేశించారు.

ఈ సమావేశంలో ఇరిగేషన్ అధికారులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్, పుష్కరకాలుగా చైర్మన్ అడబాల సత్యనారాయణ, సెక్రటరీ అడపా వీరబాబు,జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ అధికారులు రేవు పాట బకాయి వసూలు చేయడంలో నిర్లక్ష్యం...



**కూనవరం,పెన్ పవర్,నవంబర్ 29.** మండల కేంద్రంలోని గోదావరి పడవ రేవు పాటను సొంతం చేసుకున్న వ్యక్తి 8 నెలలుగా పంచాయితీకి కట్టవలసిన డబ్బులను పంచాయతీ అధికారులు ఎందుకు వసూలు చేయడం లేదని సిపిఎం మండల పట్టణ కార్యదర్శి కొండా ఈశ్వర్లు అన్నారు. సిపిఎం మండల కమిటీ సమావేశం గడ్డిపాటి షణ్ముఖరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ ఈశ్వర్లు మాట్లాడుతూ పాటదారుని నుండి రావలసిన బకాయి సొమ్మును వసూలు చేయడంలో ఎందుకు మీనమేసాలు లెక్కిస్తున్నారని ప్రశ్నించారు. పంచాయతీ అభివృద్ధికి ఉపయోగించవలసిన డబ్బులు వసూలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే వసూలు చేసి పట్టణ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేసారు. పడవ ప్రయాణికుల నుండి 40రూలు పంచాయితీ నిర్ణయించిన ధర కంటే,పాటదారులు ఒక మనిషికి100 రూ వసూలు చేస్తున్నారని సంబంధిత పంచాయతీ సెక్రటరీని అడగగా నాకు ఎటువంటి సంబంధం లేదని ఆ అధికారి చెబుతున్న తీరు ఎంతవరకు సమంజసమని అన్నారు. పంచాయతీ డబ్బుకు,ప్రజలకు అధికారులు జవాబు దారితనంగా ఉండాలని అన్నారు. ప్రయాణికుల నుండి వసూలు చేస్తున్న అధిక ధరలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనియెడల సిపిఎం ప్రజాప్రతినిధులు అన్ని గ్రామాల ప్రజలతో కూనవరం సచివాలయం,ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు తాళ్లూరు శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు తలగాని నాగరాజు,నోముల సత్యనారాయణ,తాళ్లూరి రామారావు,కొండా నాగమణి, బొజ్జ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేద్దాం-ఏఐసీసీ పరిశీలకుడు ఆలీ మెహదీ



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 29 :** కాంగ్రెస్ పార్టీని సంస్థాగత నిర్మాణం ద్వారా బలోపేతం చేద్దామని ఆ పార్టీ జాతీయ పరిశీలకుడు ఆలీ మెహదీ అన్నారు. పెద్దాపురం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో శనివారం నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి కార్యకర్తల మనోభావాలు తెలుసుకుంతున్నామని, కాంగ్రెస్ పార్టీలో కష్టబడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం సంస్థాగత నిర్మాణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను, వైఫల్యాలను ప్రజలకు వివరించి సంస్థాగతంగా పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాదేపల్లి సత్యానందం, పెద్దాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి మలకల సూరిబాబు, పట్టణ అధ్యక్షుడు తోట కరుణాకర్ (సోని), అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడాదిలో అంతర్జాలం సిగ్నల్ సమస్యలకు పరిష్కారం




**-ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**ఏలూరు, నవంబర్ 29 పెన్ పవర్:** 2027 చివరి నాటికి ఏలూరు పార్లమెంట్ పరిధిలో సిగ్నల్ నెట్ వర్క్ సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని లక్ష్యంగా నిర్ణయించామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. 4జి నెట్ వర్క్, టవర్ల సమస్యలపై శుక్రవారం ఏలూరు బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ 175 కొత్త టవర్ల ఏర్పాటుకు అనుమతులు వచ్చాయని, ఏడాదిలోగా సిగ్నల్ సమస్యలు అధికంగా ఉన్న ప్రాంతాలకు ప్రాధాన్యమిస్తూ త్వరగా టవర్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. దేశంలో ఎక్కడా నెట్ వర్క్ సమస్యలు లేకుండా టవర్లు ఏర్పాటు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు ఖచ్చితమైన లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో బి.ఎస్.ఎన్.ఎల్ జీఎం ఎల్ శ్రీనివాస్, సిబ్బంది, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాలలో అగ్రగామిగా నిలవాలి.







**శాప్ డైరెక్టర్ జగదీశ్వరి.**

**గోపాలపురం/పోలవరం, పెన్ పవర్, నవంబర్ 29.** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం విజయవంతం చేయాలని శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పిలుపునిచ్చారు. ఆత్మ నిర్భర్ కార్యక్రమం వ్యవస్థాపకత ప్రేరణ పై ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో శనివారం మంగళగిరిలో సమావేశం నిర్వహించారు. ఎస్టీ కమిషన్ చైర్మన్ చాలా బొజ్జిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జగదీశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్యులు మాట్లాడుతూ ఆత్మ నిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా యువతలో పారిశ్రామిక ఆవిష్కరణలు జరగాలన్నారు. యువత తమ కాళ్లపై తాము నిలబడే విధంగా స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే యువత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహాలు ఉపయోగించుకుని తద్వారా అభివృద్ధి చెందాలన్నారు. ఈ సంస్థ ద్వారా యువతను చైతన్యం చేసి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జాతీయ కార్యదర్శి హేమా ఎక్కా జగదీశ్వరికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సుబీర్పాల్, దక్షిణ ఇండియా కోఆర్డినేటర్ ఆదినారాయణ, జనరల్ సెక్రటరీ బి విజయ నాయక్ తదితరులు పాల్గొన్నారు. వీరందరిని ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి జగదీశ్వరి కృతజ్ఞతలు తెలిపారు.

# ముగ్గుల పోటీల ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 29:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో శనివారం స్వరాజ్య అభ్యుదయ సేవా సమితి శాస్ సీసీ ప్రెవేన్షన్ యూనిట్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జగ్గంపేట రావులమ్మ తల్లి బిర్యానీ హోటల్ పక్కన ఏరియాలో శాస్ కార్యాలయం వద్దముగ్గుల పోటీల ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ యళ్ళ పద్మలత, ప్రాజెక్ట్ మేనేజర్ వాసంశెట్టి రాజేష్ మాట్లాడుతూ ఈ ముగ్గుల పోటీల ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, సుఖ వ్యాధులు మరియు చికిత్స, ఏఆర్టి మందుల గురించి తెలియజేసారు. ముగ్గుల పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాస్ సీసీ ప్రెవేన్షన్ యూనిట్ ప్రాజెక్ట్ సిబ్బంది సత్యనారాయణ, సత్యవతి, అనిల్ కుమార్, మణికుమారి, సూర్య చక్రవేణి, దేవి పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 29:** జగ్గంపేట శ్రీ చైతన్య స్కూల్లో శనివారం రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు పెద్దాపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.ప్రసాద్ అవగాహన కల్పించారు. ముందుగా ఆయన భద్రతా తనిఖీలు ప్రధాన ప్రమాణాలు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. శ్రీ చైతన్య స్కూల్ బస్సులను తనిఖీ చేశారు. బస్సులు పర్మిట్ టైప్, ఎమర్జెన్సీ ఎగ్జిట్, విండో, ఫైర్ ఎక్జిస్టర్స్ వర్కింగ్, స్పీడ్ గవర్నమెంట్ టైర్స్ కండిషన్ పరిశీలించారు. వాటికి సంబంధించి డ్రైవర్లు క్లీనర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.ద

# మాజీ ఎంపిపి, కొడేల సావిత్రి కుటుంబానికి జ్యోతుల నెహ్రూ పరామర్శ.



**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 29:** కిర్లంపూడి మాజీ ఎంపిపి కొడేల సావిత్రి కుటుంబానికి జగ్గంపేట ఎమ్మెల్యే,తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గ సభ్యులు, జ్యోతుల నెహ్రూ శనివారం పరామర్శించారు. కొడేల సావిత్రి ఇటీవల ఆకస్మిక మృతి చెందారు. విషయం తెలుసుకున్న జ్యోతుల నెహ్రూ సావిత్రి కుటుంబ సభ్యులు కొడేల నల్లబ్బాయి, కొడేల గంగాధర్ లను పరామర్శించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా సావిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కిర్లంపూడి సొసైటీ అధ్యక్షుడు కుర్ల చినబాబు, టిడిపి నాయకులు కాళ్ళ వెంకటేష్,గుడాల రాంబాబు,ఆదారి నానాజీ,ఎడ్ల కృష్ణ తదితరులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబానికి జెకె ట్రస్ట్ 3వేలు ఆర్థిక సాయం




**కూనవరం,పెన్ పవర్,నవంబర్ 29.** మండలంలోని జగ్గవరం పంచాయతీ కోతులగుట్ట గ్రామానికి చెందిన కారం కామయ్య మరణించిన సంఘట తెలుసుకున్న జె కే ట్రస్ట్ చైర్మన్,చింతూరు టిడిపి మండల అధ్యక్షులు జమాల్ ఖాన్ 3వేలు ఆర్థిక సహాయం చేశారు. ఆ కుటుంబానికి సంబంధించిన కారం రాము జమాల్ ఖాన్ కు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీపీ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు,జగ్గవరం బూత్ ఇన్చార్జి బోడ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా కారం రాముకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# మరో 20 వేల ఎకరాలకు భూ సేకరణ

బి. ఎన్. రావు ( నగేష్ బుర్రి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు రెండో దశ భూసేకరణ తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఎయిర్‌పోర్టు, స్పోర్ట్స్‌సిటీ వంటి వాటికి భూములు అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రెండో దశ భూసేకరణకు సంబంధించి చర్చించారు. 7 గ్రామాల పరిధిలో మరో 16,666 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది రాష్ట్ర మంత్రివర్గం. ప్రభుత్వ భూమితో కలిపి మొత్తంగా 20 వేల ఎకరాలు సేకరించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు ల్యాండ్ పూలింగ్ చేపట్టే గ్రామాలను మంత్రివర్గం పరిశీలించినట్లు తెలుస్తోంది.ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దడానికి రెండోదశ భూసమీకరణ తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం (నవంబర్ 27) అన్నారు. రాజధానిలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న సంస్థలకు భూములు లేవని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఎయిర్‌పోర్టు, స్పోర్ట్స్‌సిటీ, రైల్వేస్టేషన్ నిర్మించేందుకు కూడా భూములు అవసరమని చెప్పారు. ఇవన్నీ వస్తేనే అమరావతి ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ నేపథ్యంలో రెండో దశ భూసేకరణ చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు తీసుకుంది. 7 గ్రామాల పరిధిలో మరో 16,666 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చే ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ప్రభుత్వ భూమితో కలిపి రెండో దశలో 20 వేల ఎకరాల భూమిని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో భూసేకరణతో పాటు దాదాపు 25కుపైగా అజెండా అంశాలపై చర్చించారు.ఈ కేబినెట్ సమావేశంలో భూసేకరణ చేయబోయే ప్రాంతాలను పరిశీలించినట్లు సమాచారం. హరిశ్చంద్రపురం, వైకుంఠపురం, ఎంద్రాయి, కర్లపూడి, వడ్డమాను, పెదమద్దూరు, పెదపరిమి వంటి ప్రాంతాలను పరిశీలించినట్లు తెలుస్తోంది. ఆయా గ్రామాల్లో భూ లభ్యత, రికార్డులు, యాజమాన్యం, అభ్యంతరాలు వంటి అంశాలపై అధికారులు నివేదికలు సమర్పించినట్లు చెబుతున్నారు. వైకుంఠపురంలో 3,361 ఎకరాలు, పెదమద్దూరులో 1,145 ఎకరాలు, కర్లపూడిలో 2,944 ఎకరాలు, హరిశ్చంద్రపురంలో 2,418 ఎకరాలు , వడ్డమానులో 1,913 ఎకరాలు, పెదపరిమిలో 6,513 ఎకరాలు, ఎంద్రాయిలో 2,166 ఎకరాలు సేకరించాలనుకుంటున్నట్లు తెలుస్తోంది.రైతుల వద్ద నుంచి సేకరించిన భూమితో పాటు ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూములతో కలిపి మొత్తం 20,494 ఎకరాలు సేకరించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని సమాచారం. త్వరలో రెండో విడత ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు తెలుస్తోంది. కాగా, ఇప్పటికే అమరావతి నిర్మాణానికి మొదటి విడతలో రైతుల నుంచి 34,000 ఎకరాలు సమీకరించారు. ఇప్పుడు రెండో విడతకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. వీటికి అదనంగా 16,000 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం సీఆర్డీఏకు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. అంటే.. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి మొత్తం దాదాపు 70,0 00 ఎకరాల భూమి సిద్ధమవుతోందన్నమాట.కాగా, రాజధాని రైతులతో గురువారం సచివాలంలో సమావేశమయ్యారు ముఖ్యమంత్రి చంద్రబాబు. రెండున్నర గంటల పాటు సాగిన మీటింగ్‌లో రాజధాని అభివృద్ధికి రైతులు సహకరించాలని కోరారు. రైతులు సహకరించకపోతే.. అమరావతి ఒక మున్సిపాలిటీగా మిగిలిపోతుందని అన్నారు. ప్రతి చిన్న విషయానికి సోషల్ మీడియాకు ఎక్కి రచ్చ చేయొద్దని, అంతర్గత విభేదాలతో సమస్యను పెద్దది చేయొద్దని సున్నితంగా హెచ్చరించారు. అమరావతి రైతుల్లో జేఏసీలు ఎక్కువగా ఉన్నాయని.. అందులో ఐకమత్యం లేదన్నారు. అందరూ ఒకేతాటిపై నిలబడి అమరావతి అభివృద్ధి కమిటీగా ఏర్పడాలని చంద్రబాబు సూచించారు.

# ఆ మూడు ఆస్పత్రులకు మంచి రోజులు

బి. ఎన్. రావు ( నగేష్ బుర్రి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

ప్రజారోగ్యం, ఆసుపత్రుల అభివృద్ధిపై ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా మూడు ఏరియా ఆస్పత్రుల అభివృద్ధికి నిధులు కేటాయించింది. పిఠాపురం, మంగళగిరి, చిలకలూరిపేట ఏరియా ఆస్పత్రుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకోసం ఏపీ డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ విభాగానికి 22 కోట్ల 74 లక్షల రూపాయలు అదనపు నిధులు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖ కార్యదర్శి నుంచి దీనికి సంబంధించిన ఉత్తర్వులు విడుదల అయ్యాయి.ప్రజారోగ్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం కీలక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రులలో మౌలిక వసతుల కల్పన, అధునాతన వైద్య చికిత్సలు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే మూడు నియోజకవర్గాలకు ఏపీ ప్రభుత్వం శుభవార్త వినిపించింది. రాష్ట్రంలోని మూడు ఏరియా ఆస్పత్రులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిధులు కేటాయించింది. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ విభాగానికి ఏపీ ప్రభుత్వం ఈ మేరకు రూ.22.74 కోట్లు అదనపు నిధులు కేటాయించింది. మంగళగిరి. పిఠాపురం ఏరియా ఆస్పత్రి , చిలకలూరిపేట ఏరియా ఆస్పత్రుల అభివృద్ధి కోసం ఈ నిధులను ఖర్చు చేయనున్నారు. ఈ మేరకు ఏపీ వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ ఉత్తర్వులు జారీ చేశారు.మరోవైపు మంగళగరి ఏరియా ఆస్పత్రి సామర్థ్యం ప్రస్తుతం 30 పడకలు మాత్రమే. ప్రజా అవసరాల నేపథ్యంలో ఈ ఆస్పత్రిని అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. మంగళగిరి ఏరియా ఆస్పత్రిని100 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని.. ఈ ఆస్పత్రికి అదనంగా 73 పోస్టులు కేటాయించాలని నిర్ణయించారు. ఆ నిర్ణయానికి అనుగుణంగా అదనపు పడకలు, అదనపు పోస్టుల కోసం రూ.52.20 కోట్లు కూడా కేటాయించారు. అలాగే మంగళగిరి ఏరియా ఆస్పత్రిని చినకాకాని వద్ద ఉన్న వైవీసీ క్యాన్సర్ ఆసుపత్రి స్థలంలో నిర్మించాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ప్రస్తుతం ఉన్న ఆస్పత్రి భవనం పాడవటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.మరోవైపు మంత్రి నారా లోకేష్ మంగళగిరి ఏరియా ఆస్పత్రి నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ ఆస్పత్రిని కార్పొరేట్ వసతులతో నిర్మించాలని.. అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులోకి తేవాలని అధికారులకు ఇప్పటికే సూచనలు చేశారు. మంగళగిరి ఏరియా ఆస్పత్రిని గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్.. రెండు అంతస్తులో నిర్మిస్తున్నారు.రోగులకు ఉపయోగపడేలా ఆస్పత్రిలో లిఫ్ట్ ఏర్పాటు చేయనున్నారు. విశాలమైన పార్కింగ్ స్థలం కేటాయించనున్నారు. ఈ ఏరియా ఆస్పత్రికి మంగళగిరి నియోజకవర్గం నలుమూలల నుంచి చికిత్స కోసం ప్రజలు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రోగులతో పాటుగా వారి బంధువుల కూడా అసౌకర్యం కలగకుండా వసతి ఏర్పాట్లు చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీనితో పాటుగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం ఏరియా ఆస్పత్రికి కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

# మారనున్న సింహాచలం రూపురేఖలు

బి. ఎన్. రావు ( నగేష్ బుర్రి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన జరిగింది. నాల్కో సంస్థ సీఎస్ఆర్ కింద్ ఇచ్చిన రూ. 1.58 కోట్ల నిధులతో చేపట్టిన షెడ్లకు శంఖుస్థాపన చేశారు. ఇక కోల్‌కతాకు చెందిన ఓ భక్తుడు ఇచ్చిన రూ. 45 లక్షల విరాళంతో తొలిపావంచా వద్ద నిర్మించనున్న షెడ్డుకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంఖుస్థాపన చేశారు. అంతేకాకుండా రూ. 3 కోట్లతో నిర్మించిన టీఎంఎస్ షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. సింహాచల ఆలయ ప్రక్షాళన చేసి పూర్వవైభవం తీసుకువస్తామని చెప్పారు.రాష్ట్రంలో ప్రధాన దేవాలయాల్లో ఒకటిగా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రం వెలుగొందుతోంది. విశాఖపట్నం జిల్లాలో కొలువై ఉన్న సింహాచలం అప్పన్న స్వామిని దర్శించుకోవడానికి నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఆయితే ప్రస్తుతం ఈ ప్రసిద్ధ ఆలయం రూపురేఖలు మారుతున్నాయి. భక్తులు ఇచ్చిన విరాళాలలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే శ్రీచైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి.. రూ.3 కోట్లు వెచ్చించి సింహగిరిపై టీఎంఎస్ (టెన్సిల్ మెంబ్రేన్ షెల్టర్) షెడ్డు నిర్మించారు.కాగా, ఈ టీఎంఎస్ షెడ్డు ప్రారంభోత్సవం సింహగిరిపై జరిగింది. ఝాన్సీ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో.. ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పి గణబాబు పాల్గొన్నారు. టీఎంఎస్ షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడారు. కేవలం వంద రోజుల వ్యవధిలో.. నాణ్యతలో ఏమాత్రం రాజీ పడకుండా నిర్మాణాన్ని పూర్తి చేశారని చెప్పారు. దాతలకు, గుత్తేదారులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రతినిధులు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.ఈ షెడ్డు ప్రారంభంతో పాటు పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపన కార్యక్రమాల్లో గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. సింహాచలం దేవస్థానంలో వైసీపీ పాలనలోని అవశేషాలను తొలగిస్తామన్నారు. గత ప్రభుత్వంలోని కొందరు సింహాచల క్షేత్రాన్ని వివాదాలకు చిరునామాగా మార్చారని.. తాము ఈ దేవస్థానాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి పూర్వవైభవం తీసుకువస్తామని చెప్పారు. అంతేకాకుండా గత కొన్నాళ్లుగా స్వామివారి ఆభరణాల లెక్కల్లో తేడాలు వస్తున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. ఉద్యోగుల వ్యవహారాలు, తదితర ఆరోపణలు ఆలయ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయని అన్నారు. ప్రసాద్ పథకం పనులు త్వరలోనే తిరిగి ప్రారంభిస్తామని వెల్లడించారు.సింహాచల కొండపై విరాళాలతో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. అందులో లోవతోటలో రూ. 98 లక్షలతో, ఆలయ ప్రాకారం చుట్టూ రూ. 60 లక్షలతో.. నాల్కో సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులతో చేపట్టిన షెడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. దాంతో పాటు కోల్‌కతాకు చెందిన దాత ఇచ్చిన విరాళంతో కొండ దిగువన తొలిపావంచా దగ్గర రూ. 45 లక్షలతో నిర్మించనున్నారు

# కూటమి చేతికి మండలి

బి. ఎన్. రావు ( నగేష్ బుర్రి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666



వైయస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. వారి రాజీనామాలు విషయంలో కోర్టు నాలుగు వారాల పాటు గడువు విధించింది. జయ మంగళం వెంకట్రమణ కోర్టును ఆశ్రయించడంతో ఈ మేరకు తీర్పు వచ్చింది. దీంతో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం శాసనమండలి చైర్మన్ పై ఏర్పడింది. గత ఏడాది కాలంగా ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారం నలుగుతూనే ఉంది. వైసీపీ రాజకీయ అవసరాల కోసం శాసనమండలి అవసరం. చైర్మన్ మోసేన్ రాజు ఆ పార్టీకి చెందిన నేత కావడంతో హై కమాండ్ నుంచి ఇంతవరకు ఎమ్మెల్సీల రాజీనామా పై ఆదేశాలు రాలేదు. దీంతో చైర్మన్ సైతం ఆ రాజీనామాలను ఆమోదించలేదు. అయితే ఇదే శాసనమండలిని జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకించారు. ఇప్పుడు అదే శాసనమండలి ఆయనకు అక్కరకు వస్తోంది.ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్సీలు పార్టీకి గుడ్ బై చెప్పారు. కర్రీ పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జయ మంగళ వెంకటరమణ, మర్రి రాజశేఖర్, జాకీయా ఖానం తదితర ఎమ్మెల్సీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. అయితే రాజీనామా ఆమోదానికి నోచుకోకపోవడంతో వారు తమకు నచ్చిన కూటమి పార్టీల్లో చేరారు. అయితే ఇందులో జనసేనలో చేరిన జయ మంగళం వెంకటరమణ కోర్టును ఆశ్రయించారు. నాలుగు వారాల్లో ఒక నిర్ణయం తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. అయితే రాజీనామాలను ఆమోదించిన మరుక్షణం మరికొంతమంది రాజీనామా చేసే అవకాశం ఉంది. అదే జరిగితే శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గిపోయినట్టేఇదే శాసనమండలిని జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకించారు. 2019లో వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 151 సీట్లతో ఘనవిజయం సాధించింది. అయితే అప్పటికే తెలుగుదేశం పార్టీకి శాసనమండలిలో బలం ఉంది. ఆ పార్టీ నేత మండలి చైర్మన్ గా ఉండేవారు. కీలక బిల్లులతో పాటు వైసీపీ ప్రభుత్వ నిర్ణయాలకు శాసనమండలిలో తెలుగుదేశం పార్టీ అభ్యంతరాలు చెప్పేది. బిల్లులను అడ్డగించేది. దీంతో జగన్మోహన్ రెడ్డి ఏకంగా శాసనమండలిని రద్దు చేయాలని కోరుతూ కేంద్రానికి నివేదిక ఇచ్చారు. అయితే అప్పట్లో కేంద్రం దీనికి సమతం తెలపలేదు. అప్పట్లో కేంద్రం అనుమతి ఇచ్చి ఉంటే ఇప్పటికే రద్దు జాబితాలో శాసనమండలి చేరిపోయేది.2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమికి అనుకూలంగా పనిచేసారని రఘురాజు అనే వైసిపి ఎమ్మెల్సీ పై వేటు వేశారు చైర్మన్ మోసేన్ రాజు. విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గా ఉన్న రఘురాజు పై వేటు పడడంతో ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికకు సిద్ధపడింది. కానీ కోర్టు స్టే విధించడంతో ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది. అయితే స్వయంగా ఎమ్మెల్సీలు రాజీనామా చేస్తే మాత్రం చైర్మన్ ఆమోదం తెలపడం లేదు. అయితే ఇప్పుడు జయ మంగళం వెంకటరమణ కోర్టును ఆశ్రయించడంతో.. కోర్టు ఇచ్చే ఆదేశాలు కీలకంగా మారనున్నాయి. ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదం తెలిపితే మాత్రం శాసనమండలిలో మిగతా ఎమ్మెల్సీలు సైతం రాజీనామా బాటకు అవకాశం ఉంది. అదే జరిగితే శాసనమండలి సైతం టిడిపి కూటమికి చిక్కినట్టే.

# తిరుమలలో ఏం జరుగుతోంది..

బి. ఎన్. రావు ( నగేష్ బుర్రి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

ఆ రెండు కేసులు ఏపీ పాలిటిక్స్‌ను షేక్ చేస్తున్నాయ్. కోట్లాది మంది భక్తుల విశ్వాసం..భక్తుల కొంగుబంగారంగా ఉన్న తిరుమల శ్రీవారి..కొండ చుట్టూ తిరుగుతున్న ఆ రెండు ఇష్యూస్‌పై రచ్చ కంటిన్యూ అవుతోంది. పరకామణి చోరీ కేసు అయితే బిగ్ టర్న్ తీసుకుంది. పరకామణి చోరీ కేసులో నిందితులను ఎప్పుడో గుర్తించారు. అతడి ఆస్తులపై దర్యాప్తు నడుస్తోంది. కీలక సాక్షిగా ఉన్న సతీష్‌కుమార్ అనే అధికారి అనుమానాస్పద మృతి చెందడంతో పరకామని కేసు క్లైమాక్స్‌లో బిగ్ టర్న్ తీసుకున్నట్లు అయ్యింది.ఇక హుండీ చోరీ కేసులో టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరెడ్డి, టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని సీఐడీ విచారించింది. ప్రశ్నలు వేసి ఏం జరిగిందనే దానిపై ఆరా తీసింది. పరకామణి చోరీ చేసిన రవికుమార్ ఆస్తుల జప్తులో ఏం జరిగింది.? ఎంత చోరీ జరిగితే..ఎన్ని ఆస్తులు జప్తు చేశారు.? రాజీ కుదర్చిందెవరు.? ఎవరి ఒత్తిడి వల్ల ఇదంతా చేశారని.? ఆరా తీస్తుంది సీఐడీ. నిందితులతో భూమన, ధర్మారెడ్డి, వైవీసుబ్బారెడ్డికి ఉన్న లింకులపై కూపీ లాగుతోంది. ఈ క్రమంలోనే సంచలనం సృష్టించిన టీటీడీ పరకామణి కేసులో దర్యాప్తును స్పీడప్ చేశారు సీఐడీ అధికారులు. టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని సీఐడీ మూడుసార్లు ప్రశ్నించిందిపరకామణిలో దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తిని కాపాడేందుకు గత ప్రభుత్వంలో కీలకమైన వ్యక్తులే దగ్గరుండి వ్యవహారాన్ని నడిపించారని, చివరకు కేసు పెట్టినా కూడా లోక్ అదాలత్‌లో కొట్టేసేలా ఒత్తిడి తెచ్చారని ఆరోపణలున్నాయి. ఇదంతా జరగడానికి కోట్లు చేతులు మారాయనే అభియోగాలు లేకపోలేదు. ఈ క్రమంలో అన్ని కోణాల్లో దర్యాప్తు అధికారులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ కేసు అతిపెద్ద చిక్కుముడిగా మారింది. కీలక సాక్షి లేటెస్ట్‌గా మృతి చెందడంతో కేసు మరింత జఠిలం అవుతోందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయ్. పరకామణి కేసులో

కూడా మరోసారి వైవీ సుబ్బారెడ్డికి సీఐడీ నుంచి పిలుపురావడం రకరకాల చర్చకు దారితీస్తోంది.ఇక తిరుమల కల్తీ నెయ్యి కేసు కూడా కొత్త టర్న్ తీసుకుంటోంది. సుప్రీం ఆదేశాలతో ఏర్పాటైన స్పెషల్ సిట్..ఇప్పటికే టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని విచారించింది. టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ అప్పన్నను అరెస్ట్ చేసింది. లేటెస్ట్‌గా వైవీ సుబ్బారెడ్డిని కూడా హైదరాబాద్‌లోని ఆయన ఇంట్లో ప్రశ్నించింది స్పెషల్ సిట్ టీమ్. అయితే 2019 నుంచి 2014 వరకు జరిగిన నెయ్యి సరఫరాపై మాత్రమే ఎందుకు విచారణ చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు వైవీ సుబ్బారెడ్డిపదేళ్లలో నెయ్యి సప్లైపై విచారణ చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. లడ్డూ ఆరోపణలపై పాలీ గ్రాఫ్ పరీక్షకు సిద్దంగా ఉన్నట్లు ప్రకటించిన సుబ్బారెడ్డి..రాజకీయాలకు ఆలయాలను వాడుకుంటున్నారని ఆరోపించారు. స్వామివారి లడ్డూ ప్రసాద విషయంలో తనపై విషప్రచారం చేస్తున్నారని..కల్తీ నెయ్యి వ్యవహారంలో లైడిటెక్టర్ టెస్టుకైనా సిద్ధమని అంటున్నారు వైవీ సుబ్బారెడ్డి. తనకు కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు ఉండగా..నెయ్యిలో అవినీతి ఎందుకు చేస్తానని ప్రశ్నిస్తున్నారు. పరకామణి విషయంలో ఏం జరిగిందో తనకు తెలియదంటున్న వైవీ సుబ్బారెడ్డి..శ్రీవారి సేవలో నీతి నిజాయితీతో పనిచేశానని చెప్తున్నారు.అటు దర్యాప్తు సంస్థల విచారణ కొనసాగుతుండగానే..ఏపీ ప్రభుత్వం మాత్రం నిందితుల పట్ల కఠినంగా ఉంటామని తేల్చి చెబుతోంది. తప్పుచేసిన వారిని శ్రీవారు వదిలిపెట్టరని..శిక్ష అనుభవించాల్సిందేనని హెచ్చరిస్తోంది. అయితే కల్తీ నెయ్యి కేసులో సిట్..పరకామణి కేసులో సీఐడీ దర్యాప్తు స్పీడప్ అవడం ఉత్కంఠ రేపుతోంది. ఓవైపు విచారణ కొనసాగుతుండగానే..ఓవైపు కల్తీ నెయ్యి..ఇంకోవైపు పరకామణి వ్యవహారంపై.. కూటమి, వైసీపీ మధ్య మాటల యుద్ధం సాగుతోంది.సమయం, సందర్భం దొరికినప్పుడల్లా కూటమి లీడర్లు రియాక్ట్ అవడం..తామేం తప్పు చేయలేదని వైసీసీ లీడర్లు వివరణ ఇచ్చుకుంటుండం..హాట్ టాపిక్‌గా నడుస్తోంది. పరకామణి కేసుతో పాటుకల్తీ నెయ్యి ఇష్యూలో కూడా వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి ఇద్దరు విచారణను ఫేస్ చేస్తుండటం వైసీపీకి హెడెక్‌గా మారింది. భూమన కరుణాకరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి చుట్టూ ఈ రెండు కేసుల విచారణ కొనసాగుతుండటం బర్నింగ్ టాపిక్ అవుతోంది.అయితే ఈ ముగ్గురు వైసీపీ అధినేతకు జగన్‌కు సన్నిహితులు. వైవీ సుబ్బారెడ్డి అయితే జగన్‌కు బాబాయ్ అవుతారు. భూమన వైఎస్సార్ నుంచి జగన్ వరకు వాళ్ల ఫ్యామిలీ వెంట నడిచిన నేత. ఇక ధర్మారెడ్డి వైసీపీ హయాంలో టీటీడీలో అన్నీ తానై వ్యవహరించారు. ఈ ముగ్గురిని కార్నర్ చేసి..జగన్‌ను రాజకీయంగా వీక్ చేయాలని కూటమి కుట్ర చేస్తోందని ఆరోపిస్తోంది వైసీపీ. పరకామణి కేసు..కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో కన్‌క్లూజన్ ఎప్పుడో వేచి చూడాలి మరి

# 3 లక్షల కోట్లు దాటిన వైజాగ్ డేటా సెంటర్

బి. ఎన్. రావు ( నగేష్ బుర్రి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం ఇప్పుడు దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ల హబ్గా రూపుదిద్దుకుంటోంది. టెక్ దిగ్గజాలు, ప్రపంచ స్థాయి సంస్థలు ఇక్కడ డేటా సెంటర్ల ఏర్పాటుకు క్యూ కట్టడంతో, మొత్తం పెట్టుబడులు ఏకంగా రూ. 3 లక్షల కోట్లకు పైగా చేరినట్లు తెలుస్తోంది.తాజాగా ఈ పెట్టుబడుల సునామీకి ఊతం ఇస్తూ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో భారీ అడుగు వేసింది. రిలయన్స్, బ్రూక్‌ఫీల్డ్ , డిజిటల్ రియాల్టీ వంటి సంస్థల సంయుక్త భాగస్వామ్యంతో ఏర్పాటైన 'డిజిటల్ కనెక్షన్' విశాఖలో ఒక గిగావాట్ సామర్థ్యం గల అత్యాధునిక ఏఐ డేటా సెంటర్‌ను నిర్మించనుంది.ఈ ప్రాజెక్టు కోసం రిలయన్స్ జాయింట్ వెంచర్ సుమారు రూ. 98,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టనుంది. 1,000 మెగావాట్ల హైపర్‌స్కేల్ ఏఐ డేటా సెంటర్. సుమారు 400 ఎకరాల విస్తీర్ణంలో దీనిని ఏర్పాటు చేయనున్నారు.

2030 నాటికి ఇది అందుబాటులోకి వస్తుందని అంచనా. రిలయన్స్‌తో పాటు ఇప్పటికే ప్రపంచ దిగ్గజ సంస్థలు విశాఖలో భారీ పెట్టుబడులు ప్రకటించాయి. దాదాపు రూ. 1.35 లక్షల కోట్లకు పైగా పెట్టుబడితో 1 %+ఔ% సామర్థ్యం గల ఏఐ డేటా సెంటర్. రూ. 1.10 లక్షల కోట్లతో డేటా సెంటర్ల నిర్మాణం. రూ. 16,000 కోట్ల పెట్టుబడితో 550 మెగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్ల కాంప్లెక్స్. సబ్‌సీ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల ఏర్పాటు, సిఫీతో కలిసి 500 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ (రూ. 15,266 కోట్లు)మొత్తంగా, రాష్ట్ర ప్రభుత్వం 2030 నాటికి 6,000 మెగావాట్ల డేటా సెంటర్‌ల సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే 3.65 గిగావాట్లకు పైగా ఒప్పందాలు కుదిరాయి. ఈ భారీ పెట్టుబడులతో విశాఖపట్నం రానున్న రోజుల్లో భారతదేశ 'డేటా రాజధాని'గా అవతరించడం ఖాయమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీని ద్వారా వేల సంఖ్యలో కొత్త ఉద్యోగాలు, నూతన సాంకేతిక ఆవిష్కరణలకు కేంద్రంగా వైజాగ్ మారనుంది.

# అనుభవం కన్నా అడ్డంకులే ఆటంకాలు

బి. ఎన్. రావు ( నగేష్ బుర్రి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవాన్ని ఉపయోగించి రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ ఈసారి మాత్రం ఆయనకు అనుభవం కన్నా అడ్డంకులే ఆటంకాలుగా మారే అవకాశాలున్నాయి. నిధుల కొరతతో పాటు సంక్షేమాన్ని అమలు చేయడం కత్తిమీద సాముగా మారింది. ప్రతిపక్షం నుంచి వచ్చే విమర్శలను తిప్పికొట్టాలన్న ప్రయత్నంలో ఆయన ఇచ్చిన హామీలను అమలు చేశామని చెప్పేశారు. మహిళలకు నెలకు పదిహేను వందల రూపాయలు ఆడబిడ్డ పథకం కింద.. నిరుద్యోగులకు నెలకు మూడు వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీని ప్రతిపక్ష వైసీపీ పదే పదే గుర్తు చేస్తుంది.రెండు పథకాలు అమలు చేయాలంటే అంత సులువు కాదు. ఆడబిడ్డ పథకం అమలు చేయాలంటే ప్రభుత్వానికి చెందిన ఆస్తులు అమ్మాల్సిందేనని

అచ్చెన్నాయుడు గతంలో చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకోవాలి. అర్హులు ఎందరు? ఎవరికి ఇస్తారన్న దానిపై పథకం క్లిక్ అయ్యేది ఆధారపడి ఉంటుంది. ఏదో కొందరికి ఇచ్చామని మమ అనిపించడానికి వీలులేదు. మహిళల్లో ఒకరికి వచ్చి పది మందికి పథకం రాకపోతే ఇరవై మంది వ్యతిరేకమవుతారు. నిరుద్యోగ భృతి కూడా అంతే. అది అమలుకు సాధ్యమయ్యే హామీ కాదు. నిరుద్యోగ యువతకు నెలకు మూడు వేల రూపాయలు ఇవ్వాలంటే ఖజానా సరిపోదు. అందుకే చంద్రబాబు ఆచితూచి వ్యవహరిస్తున్నారు.గతంలో సంక్షేమంపై చంద్రబాబు ఎన్నడూ ఇలా టెన్షన్ పడలేదు. ఆయన దృష్టంతా అభివృద్ధిపైనే ఉంది. గత ప్రభుత్వం అప్పులు చేసిందని, విధ్వంసం నుంచి బయటపడేస్తున్నామని చెప్పాలనుకున్నా కుదిరే పని కాదు. ఎందుకంటే ఇప్పటికే రెండేళ్ల సమయం పూర్తయింది. ప్రస్తుతం గ్రౌండ్ చేసిన హామీలను అమలు చేయడానికే అప్పులు చేయాల్సి వస్తుంది.

ప్రతి నెల అప్పుల కోసం ఢిల్లీ వైపు చూడాల్సి వస్తుంది. మరొకవైపు రాజధాని నిర్మాణం, పోలవరం పూర్తి చేయడం వంటివి కూడా సవాలుగా మారుతున్న సమయంలో చంద్రబాబు నాయుడు ఈ రెండు పథకాలను అమలు చేయడానికి అవసరమైన నిధులను సమకూర్చుకోవడానికి తలకిందులు తపస్సు చేసినా సాధ్యం కాదన్నది ప్రతిపక్షం ఆలోచన. అందుకే ఆరెండింటిపైనే ఎక్కువగా విమర్శలు చేస్తున్నారు. మరి చంద్రబాబు ఈ రెండు పథకాల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాలి

## క్రికెట్ ప్రియులకు గుడ్ న్యూస్.. WPL షెడ్యూల్ రిలీజ్.. తొలి మ్యాచ్ ఎవరెవరి మధ్య అంటే..?





**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ ప్రియులకు గుడ్ న్యూస్ గుడ్ న్యూస్. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు డబ్ల్యూపీఎల్-2026 పూర్తి షెడ్యూల్?ను శనివారం (నవంబర్ 29) బీసీసీఐ ప్రకటించింది. 2026, జనవరి 9వ తేదీన డబ్ల్యూపీఎల్ టోర్నీకి తెర లేవనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తొలి మ్యాచ్?లో తలపడనున్నాయి. ఈ ఓపెనింగ్ మ్యాచ్?కు నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం అతిథ్యం ఇవ్వనుంది. 2025, ఫిబ్రవరి 5వ తేదీన ఫైనల్ మ్యాచ్ జరగనుంది. మొత్తం 28 రోజుల పాటు జరిగే ఈ టోర్నమెంట్ ముంబై, వడోదరలోని రెండు వేదికలలో జరగనుంది. తొలి 11 మ్యాచులు నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరగనుండగా.. ఫిబ్రవరి 3న జరిగే ఎలిమినేటర్, ఫైనల్‌తో సహా టోర్నమెంట్‌లోని మిగిలిన మ్యాచ్‌లకు వడోదరలోని కోటంబి స్టేడియం అతిథ్యం ఇవ్వనుంది. పురుషుల అండర్-19 ప్రపంచ కప్, పురుషుల T20 ప్రపంచ కప్ వంటి అంతర్జాతీయ టోర్నీలకు క్లాష్ కాకుండా పకడ్బందీగా డబ్ల్యూపీఎల్ షెడ్యూల్ రూపొందించారు. ఇక.. డిఫెండింగ్ ఛాంపియన్స్ ముంబై ఇండియన్స్ మూడవ టైటిల్‌పై కన్నేయగా.. మూడు సీజన్లలో రన్నరప్‌గా నిలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ ఈసారి ఎలాగైనా టైటిల్ గెలవడమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. మరోవైపు ఆర్సీబీ రెండోసారి డబ్ల్యూపీఎల్ విజేతగా నిలవాలని ఉవ్విళ్లూరుతోంది. ఇప్పటి వరకు ఒక్కసారి కూడా టైటిల్ రౌండ్‌కు చేరుకోని గుజరాత్ జెయింట్స్, యూపీ వారియర్జ్ ఈసారి టైటిల్ గెలవాలనే కసితో బరిలోకి దిగుతున్నాయి.

## ఫ్యూచర్ గురించి ఊహాగానాలు పట్టించుకోవద్దు.. ముందు మేం చెప్పినట్లు చెయ్: రోహిత్‌కు BCCI మెసేజ్



**హైదరాబాద్ పెన్ పవర్:** టెస్టులు, టీ20 లకు గుడ్ బై చెప్పిన రోహిత్ శర్మ ఫ్యూచర్ పై క్రికెట్ ఫ్యాన్స్ లో చాలా రోజులుగా గందరగోళం నెలకొంది. 2027 వరల్డ్ కప్ లో హిట్ మ్యాన్ ఉంటారా..? ఉండరా..? అనే ప్రశ్నలు సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతూనే ఉన్నాయి. ఈ విషయంలో బీసీసీఐ రోహిత్ శర్మకు క్లారిటీ ఇచ్చింది. అందుకు సంబంధించి డైరెక్ట్ మెసేజ్ పంపడం చర్చనీయాంశంగా మారింది. రోహిత్ శర్మ 2024 జూన్ 29న టీ20 లకు, 2025 మే 7న టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాడు. దీని తర్వాత ఇంటర్నేషన్ క్రికెట్ లో రోహిత్ ఫ్యూచర్ ఎలా ఉండబోతుందనే చర్చలు కొనసాగుతున్న వేళ.. బీసీసీఐ రోహిత్ తో మాట్లాడటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఫామ్, ఫిట్నెస్ కారణంగా రోహిత్ పై వేటు పడుతుందనే చర్చలు నడుస్తున్న వేళ.. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్ లో.. ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ చేయటమే కాకుండా టోర్నమెంట్ లో టాప్ స్కోరర్ గా నిలిచి ఆశ్చర్యపరిచాడు హిట్ మ్యాన్. సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ కు మళ్లీ జాయిన్ అవుతున్నాడు. రాంచీ, రాయిపూర్, వైజాగ్ లో నవంబర్ 30, డిసెంబర్ 3, డిసెంబర్ 6 తేదీలలో సౌతాఫ్రికాతో వన్డేలు ఉన్నాయి. వన్డేల ముందు బీసీసీఐ రోహిత్ మాట్లాడటం ఆసక్తిగా మారింది.

**బీసీసీఐ ఏం చెప్పింది..?**

సౌతాఫ్రికాతో తొలి వన్డేకు ముందు నవంబర్ 29న రోహిత్ కు మెసేజ్ పంపింది బీసీసీఐ. ఈ సందర్భంగా ఫిట్ నెస్, పర్ఫార్మెన్స్ పైనే ఫోకస్ చేయమని.. ఫ్యూచర్ గురించిన ఊహాగానాలను పట్టించుకోవద్దని సూచించింది. ఆస్ట్రేలియా సిరీస్ లో చూపిన అగ్రెసివ్ బ్రాండ్ క్రికెట్ ను కంటిన్యూ చేయాలని రోహిత్ కు చెప్పింది. రోహిత్ ఫియర్లెస్ బ్యాటర్. ఆస్ట్రేలియాలో కండిషన్స్ దారుణంగా ఉంటాయి. అయినప్పటికీ సిరీస్ లో హైయెస్ట్ రన్ స్కోరర్ గా నిలిచాడు. అదే విధంగా ప్రస్తుత సిరీస్ లో కోహ్లీతో కలిసి టీమిండియాను లీడ్ చేయాలని సూచించింది. యంగ్ బ్యాటర్స్ లో కాన్ఫిడెన్స్ నింపాల్సిందిగా సూచించింది.

**సౌతాఫ్రికా సిరీస్ తర్వాత రోకో ఫ్యూచర్ పై నిర్ణయం:**

2027 వరల్డ్ కప్ ను దృష్టిలో ఉంచుకుని రోహిత్, కోహ్లీ ఫ్యూచర్ పై దృష్టి సారించిన బీసీసీఐ.. సౌతాఫ్రికాతో సిరీస్ తర్వాత ఈ అంశంపై మీటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. వాళ్ల ఫ్యూచర్ గురించి క్లారిటీ ఇవ్వాల్సిన బాధ్యత ఉందని.. బీసీసీఐ కి చెందిన వర్గాలు తెలిపాయి.

## రెండు వేదికల్లో డబ్ల్యూపీఎల్ 2026 మ్యాచ్‌లు..

- **జనవరి 9న డబ్ల్యూపీఎల్ 2026 సీజన్ ప్రారంభం**
- **తొలి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఢీ**
- **నవీ ముంబై, వడోదర నగరాల్లో మ్యాచ్‌ల నిర్వహణ**
- **ఫిబ్రవరి 5న వడోదరలో ఫైనల్ పోరు**
- **తొలిసారిగా జనవరి-ఫిబ్రవరి నెలల్లో టోర్నీ**




**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి ( శనివారం విడుదల చేసింది. ఈ మెగా టోర్నీ జనవరి 9న ప్రారంభం కానుండగా, తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్, 2024 విజేత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. ఈ ఆరంభ మ్యాచ్‌కు నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం వేదిక కానుంది. ఈ సీజన్‌లోని మ్యాచ్‌లను రెండు నగరాల్లో నిర్వహించనున్నారు. తొలి దశలో భాగంగా జనవరి 9 నుంచి 17 వరకు నవీ ముంబైలో 11 మ్యాచ్‌లు జరుగుతాయి. అనంతరం టోర్నీ గుజరాత్‌లోని వడోదరకు షిఫ్ట్ అవుతుంది. ప్లేఆఫ్స్‌తో సహా మిగిలిన 11 మ్యాచ్‌లకు వడోదరలోని కోటంబి స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. ఫిబ్రవరి 5న ఫైనల్ మ్యాచ్‌ను కూడా ఇక్కడే నిర్వహిస్తారు.

లీగ్ దశ ఫిబ్రవరి 1న ముగియనుండగా, పాయింట్ల పట్టికలో రెండు, మూడు స్థానాల్లో నిలిచిన జట్ల మధ్య ఫిబ్రవరి 3న ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతుంది. టేబుల్ టాపర్‌గా నిలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. గత మూడు సీజన్లుగా ఫిబ్రవరి-మార్చి నెలల్లో జరిగిన ఈ టోర్నీ, అంతర్జాతీయ మ్యాచ్‌లతో క్లాష్ కాకుండా ఉండేందుకు ఈసారి జనవరి-ఫిబ్రవరి విండోలో నిర్వహిస్తున్నారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన మెగా వేలం తర్వాత జట్లు మరింత బలంగా మారాయని, ఈ సీజన్ మరింత ఆసక్తికరంగా సాగుతుందని బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా తెలిపారు. ఇప్పటివరకు జరిగిన సీజన్లలో ముంబై ఇండియన్స్ రెండుసార్లు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒకసారి టైటిల్ గెలుచుకోగా, ఢిల్లీ క్యాపిటల్స్ మూడుసార్లు రన్నరప్‌తో సరిపెట్టుకుంది.

## రుక్మిణి ఖాతాలో మూడు పాన్ ఇండియాలు



మృణాల్ ఠాకూర్ యొక్క తాజా ఫ్యాషన్ ఎంపిక



ఇటీవలి కాలంలో రష్మిక మందన్న, కియరా అద్వాణీ, శ్రీలీల లాంటి పాపులర్ పేర్లు మాత్రమే వింటున్నాం. అలాంటి సమయంలో రేస్ లోకి దూసుకొచ్చింది రుక్మిణి వసంత్. ఈ బ్యూటీ కాంతార 2లో రాకుమారి పాత్రలో అద్భుత అభినయంతో ఆకట్టుకుంది. కాంతార 2 బాక్సాఫీస్ వద్ద దాదాపు 800కోట్లు వసూలు చేసింది.ఈ సినిమాతో పాటు, యష్‌తో %-%టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్%-%, జూనియర్ ఎన్టీఆర్ తో మోస్ట్ అవైటెడ్ %చీ=%నీల్ ప్రాజెక్టులోను నటిస్తోంది. రుక్మిణి కెరీర్ ఇటీవల కొత్త దశలోకి ప్రవేశించింది. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించడం ఖాయమని, ఇద్దరు బిగ్గెస్ట్ పాన్ ఇండియన్ స్టార్లతో సినిమాలు తన రేంజును అమాంతం పెంచేస్తాయని కూడా అంచనా వేస్తున్నారు. రెండు క్రేజీ పాన్ ఇండియన్ సినిమాలు 1000 కోట్ల క్లబ్ లో చేరతాయని కూడా ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ రెండు సినిమాలతో పాటు మరో పెద్ద స్టార్ తో పాన్ ఇండియన్ సినిమాకి రుక్మిణి సంతకం చేయబోతోందన్న గుసగుస కూడా వినిపిస్తోంది.ఇక రుక్మిణి గురించి తెలుసుకోవాల్సిన చాలా విషయాలున్నాయి. ఈ భామ ఇకపై ఒకసారి ఒక విషయంపై మాత్రమే దృష్టి సారిస్తానని చెప్పింది. ఫోన్‌లు మన దృష్టిని చెదరగొట్టగలవు. కాబట్టి కొన్నిసార్లు నేను జర్నల్ లేదా స్కెచ్ చేసాను. పాత్ర నుండి భావోద్వేగపరంగా కొట్టుకుపోకుండా ఒక వస్తువుపై ఘాఢంగా దృష్టి పెట్టడానికి స్కెచింగ్ నాకు చాలా సహాయపడిందని రుక్మిణి తెలిపింది.రుక్మిణి నటనలోకి అడుగుపెట్టడానికి చాలా కాలం ముందు నుండి కథలను చాలా ప్రేమిస్తుంది. తన బాల్యం లోనే అమర్ చిత్ర కథ - టింకిల్ కామిక్స్ చదివిన రోజులను గుర్తు చేసుకుంది. స్వచ్ఛమైన హాస్యం కోసం, డెర్రీ గర్ల్స్ ఆమె ఎంపిక. తనకు %-%ఓం శాంతి ఓం%-% ఇష్టమైన చిత్రం అని కూడా చెప్పింది. ఇది పరిశ్రమను ప్రేమ సహా ఎప్పుడూ ద్వేషం నుంచి బయటపడేలా చేస్తుంది. నేను దానిని చూసిన ప్రతిసారీ కొత్తదాన్ని కనుగొంటాను అని రుక్మిణి చెప్పింది.



అబ్బురపరిచే రెడ్ డ్రెస్‌లో సారా అలీ ఖాన్ స్టన్స్

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com